RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 86 ఆదివారం 09 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై పోలీసుల ప్రత్యేక ఆంక్షలు

- హైదరాబాద్ సీపీ కీలక ఆదేశాలు
- మద్యం దుకాణాలు, హోటళ్లు మూసివేత
- నియోజకవర్గం పరిధిలో 144 సెక్షన్ విధింపు
- పోలింగ్ కేంద్రాల వద్ద ఐదుగురికి మించి గుమికూడొద్దు
- ఓట్ల లెక్కింపు రోజు టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడంపై నిషేధం
- పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు



జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని

- మిగతా 2 లో

## పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు



- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని విమర్శ
- ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందన్న టీపీసీసీ చీఫ్
- మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదన్న మీనాక్షి
- ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. దీనిని రాహుల్ గాంధీ ఇదివరకే ఆధారాలతో సహా నిరూపించారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో

- మిగతా 2 లో

## బెంజ్ కారులో తిరిగే స్థోమత ఉన్నా నేను గంజికే కనెక్ట్ అయ్యాను

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- సంగారెడ్డిలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న జగ్గారెడ్డి
- మిత్రులతో సరదాగా మాట్లాడిన జగ్గారెడ్డి
- గంజి తాగి బతికిన వాళ్లు బెంజ్‌లో తిరిగినప్పటికీ గతాన్ని మరిచిపోవద్దని వ్యాఖ్య



బెంజ్ కారులో తిరిగే స్థోమత ఉన్నప్పటికీ తాను గంజికే కనెక్ట్ అయిన వ్యక్తినని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఒకప్పుడు గంజి తాగిన వాళ్లు ఆ తర్వాత కారులో తిరుగుతూ తాము గతంలో గడిపిన జీవితాన్ని మరిచిపోతున్నారని ఆయన అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన మిత్రులతో సరదాగా మాట్లాడుతూ, దేశం, రాష్ట్రంలో ఇది పెద్ద సమస్యగా మారిందని ఆయన అన్నారు. గంజి తాగి బతికిన వాళ్లు బెంజ్‌లో తిరిగినప్పటికీ గతాన్ని మరిచిపోకూడదని ఆయన అన్నారు.

## సీఎం రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది



2 లో

కవిత తీవ్ర విమర్శలు

ఫీజు బకాయిలు చెల్లించకుండా బెదిరింపులా అని కవిత ఫైర్

కాలేజీ యాజమాన్యాల తాట తీస్తామనడం దారుణమని విమర్శ

మాట తప్పింది మీరు, బంద్‌కు కారణమూ మీరేనని ఆరోపణ

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

డిసెంబర్ 19 వరకు కొనసాగనున్న సమావేశాలు

కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ఆమోదం

అధికారికంగా ప్రకటించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



2 లో

## బెంగళూరు పరప్పన జైలులో ఫోన్లు మాట్లాడుతూ, టీవీలు చూస్తున్న ఖైదీలు!

- సామాజిక మాధ్యమాలలో వైరల్ అయిన వీడియో క్లిప్స్
- అత్యాచారం, హత్య కేసుల నిందితుడు కూడా మొబైల్ వినియోగిస్తున్నట్లు వీడియోలు
- జైలులో వెలుగు చూసిన భద్రతా లోపాలు
- దీనిపై దర్యాప్తునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదేశించారు



కర్ణాటక రాజధాని బెంగళూరులోని పరప్పన అగ్రహార కేంద్ర కారాగారంలో ఖైదీలు

- మిగతా 2 లో

## టీడీపీతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం


- కురుబ సోదరులను గుండెల్లో పెట్టుకుంటాం
- టీడీపీకి అండగా నిలిచిన కురుబ సోదరులను మరువమన్న మంత్రి
- కనకదాస జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని ప్రకటన
- కళ్యాణదుర్గంలో భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించిన లోకేశ్
- భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత టీడీపీదేనని హామీ
- పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేరుస్తామని స్పష్టీకరణ



టీడీపీకి అండగా నిలిచిన కురుబ సోదరులను ఎప్పటికీ మరువబోమని, వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. భక్త కనకదాస 538వ జయంతిని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం లోకేశ్ ప్రసంగించారు. తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇకపై

- మిగతా 2 లో

## ఎర్రచందనం స్మగ్లర్లకు పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్



- ఆపరేషన్ మొదలైతే ఆగదు
- ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామన్న పవన్ కల్యాణ్
- నలుగురు కీలక స్మగ్లర్లను గుర్తించామని వెల్లడి
- తిరుపతిలో అటవీ ప్రాంతాలు, గోదాములను పరిశీలించిన అటవీశాఖ మంత్రి
- స్మగ్లింగ్ కట్టడికి కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంటామని వెల్లడి
- అక్రమార్కుల ఆస్తులు స్వాధీనం చేసుకుంటామని తీవ్ర హెచ్చరిక
- చెట్ల నరికివేతలో పాలుపంచుకోవద్దని స్థానికులకు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ

- మిగతా 2 లో

# 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వండి

- సీఎం చంద్రబాబు ఆదేశం
- 48 మంది ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్
- పార్టీ కార్యాలయ సిబ్బందితో సీఎం చంద్రబాబు సమావేశం
- పింఛన్లు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గొనని ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలన్న సీఎం
- ప్రభుత్వ కార్యక్రమాల పట్ల 48 మంది ఎమ్మెల్యేల నిర్లక్ష్యం
- ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- సంబంధిత ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు ఇవ్వాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశం
- ప్రజాప్రతినిధులు ప్రజలకు చేరువ కావడం తప్పనిసరి అని స్పష్టీకరణ



ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ వంటి కీలక కార్యక్రమాలకు హాజరుకాని


- మిగతా 2 లో

# సంపాదకీయం

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

మన జీవన ప్రయాణంలో రోడ్లు, రవాణా అనేవి అత్యంత కీలకమైనవి. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వం ఒక్కటే భరించే బాధ్యత కాదు, ప్రతి పౌరుడి వ్యక్తిగత ధర్మం కూడా. మన దేశంలో ప్రతిరోజూ వందలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. వేలాది కుటుంబాలు శాశ్వత దుఃఖంలో మునిగిపోతున్నాయి. ఈ ప్రమాదాల వల్ల వ్యక్తిగత నష్టం మాత్రమే జరగడం లేదు. కుటుంబాల ఆర్థిక వెన్నెముకలు తెగిపోతున్నాయి, సామాజిక స్థిరత్వం దెబ్బతింటున్నది, తద్వారా దేశ అభివృద్ధి కుంటుపడుతున్నది. అతివేగం, రెడ్ సిగ్నల్ దాటడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి నిర్లక్ష్యాలు యువకుల జీవితాలను, వారి కుటుంబాలను నాశనం చేస్తున్నాయి. మన జీవితాలు మన బాధ్యత. మనందరి సమష్టి బాధ్యత! తెలంగాణ ప్రభుత్వం రోడ్డు భద్రతను అత్యంత ప్రాధాన్యం గల అంశంగా తీసుకుంటోంది."ఆగండి... జీవితం కొనసాగేందుకు!" అన్నది ప్రభుత్వం నినాదం. ఈ నినాదం మాటలకే పరిమితం కాకుండా, రోజువారీ జీవితంలో ఒక అలవాటుగా మారాలి. ప్రతి రోడ్డు ప్రయాణం ఒక సంతోషకరమైన అనుభవంగా మారాలి. మనం సురక్షితంగా ఇంటికి చేరుకుంటే, మన కుటుంబాలు సంతోషంగా ఉంటాయి. సమాజం బలంగా నిలుస్తుంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంలో రవాణాశాఖ రోడ్డు భద్రతను బలోపేతం చేస్తోంది. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో అత్యాధునిక సాంకేతికతను ప్రవేశపెట్టాం. డ్రైవర్ అలిసిపోయినప్పుడు హెచ్చరించే వ్యవస్థలు, సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, వేగ నియంత్రణ పరికరాలు.. మొదలైన వాటి ఏర్పాటు ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తోంది. ప్రతి డ్రైవర్‌కు, కండక్టర్‌కు సురక్షిత డ్రైవింగ్, ఫస్ట్ ఎయిడ్, అత్యవసర సహాయంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రమాద సమయంలో తక్షణ చర్యలు సాధ్యం అవుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, సిగ్నల్ లైట్లు, రోడ్డు సైనేజీ, రంప్‌లు ఏర్పాటు చేస్తున్నాం. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో 'రోడ్డు భద్రతా వారోత్సవాలు' నిర్వహించడం లాంటి అవగాహన కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల్లో, ముఖ్యంగా యువతలో భద్రతా భావనను నాటుతున్నాం. ప్రమాదం జరిగిన మొదటి గంటలోనే 'గోల్డెన్ అవర్ రెస్పాన్స్'లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు, ఫైర్ సర్వీసెస్, ఆరోగ్య శాఖల సమన్వయంతో ప్రాణరక్షణ చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి అనేక చర్యలు ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి. కానీ ఇవన్నీ సఫలం కావాలంటే ప్రజల సహకారం అవసరం. ప్రభుత్వ చర్యలు%-% ప్రజల బాధ్యతలు కలిస్తేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి. సురక్షిత ప్రయాణాలు సాధ్యమవుతాయి.చట్టాలు, సదుపాయాలు ఎన్ని ఉన్నా మనలో బాధ్యత లేకపోతే మార్పు రాదు. ప్రతి వాహనదారుడు రోడ్డు మీద ఉన్న ప్రతి ఒక్కరి ప్రాణానికీ బాధ్యత వహించాలి. తాగి వాహనం నడపడాన్ని మానుకోవాలి. మన ప్రాణాలను కాపాడే హెల్మెట్, సీటుబెల్టులను తప్పనిసరిగా ధరించాలి. తలకు గాయాలవ్వడం వల్లనే 70శాతం మరణాలు జరుగుతున్నాయని నివేదికలు తెలుపుతున్నాయి. ప్రయాణ సందర్భంలో ఫోన్‌లను ఉపయోగించకండి, వేగాన్ని తగ్గించండి. అతివేగం 60శాతం ప్రమాదాలకు కారణమవుతున్నది. ఒక్క క్షణం ఏమారినా మనకు, మన కుటుంబాలకు శాశ్వత నష్టం జరుగుతుందనే వాస్తవాన్ని గుర్తెరగండి. రోడ్డు మనందరిది%-% పాదచారులకు, సైకిలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వండి. ఓవర్ లోడింగ్ విషయంలోను, రాత్రి ప్రయాణాల సమయంలోను జాగ్రత్తలు తీసుకోండి. ఈ సామాజిక బాధ్యతలు మనలో సానుకూల మార్పును తెస్తాయి. మన సమాజాన్ని మరింత బలంగా, సంతోషంగా నిర్మిస్తాయి. ప్రతి చిన్న అడుగు కూడా ఒక పెద్ద మార్పునకు దారి తీస్తుంది.రోడ్డు అనేది మనందరం పంచుకునే స్థలం, అంతేగానీ పోటీ మైదానం కాదు. రోడ్డు మీద 'నాకు మాత్రమే అర్జెంట్ పని ఉంది' అనే ఆలోచనను వదిలేయాలి. క్రమశిక్షణ, సహనం, ఇతరుల భద్రత పట్ల గౌరవం ఇవ్వడం లాంటివే రోడ్డు భద్రతకు మూలస్తంభాలు. ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలి. ప్రతి ఆగడం జీవితాన్ని కొనసాగించే మొదటి అడుగు కావాలి. మనమందరం కలిసి నడిస్తేనే సురక్షిత రోడ్డు, రక్షిత ప్రయాణం మన సొంతం! ఈ సంస్కృతి మన రోజువారీ జీవితంలో సానుకూల శక్తిని నింపుతుంది. మన పిల్లలకు మంచి భవిష్యత్తును అందిస్తుంది. సురక్షిత రోడ్డు మన సమాజాన్ని మరింత ఐక్యంగా, సంతోషంగా చేస్తుంది. తెలంగాణ రవాణా శాఖ తరపున నేను ప్రతి పౌరునికీ ఈ పిలుపునిస్తున్నాను: మనమంతా రోడ్డు భద్రతా రాయబారులుగా మారుదాం!

# టీడీపీతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం



**మొదటిపేజీ తరువాయి** – కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తున్నామని, ఇది తన జీవితంలో మరిచిపోలేని రోజని అన్నారు.

**పాదయాత్ర హామీలు నెరవేరుస్తాం**

తన యువగళం పాదయాత్రలో కురుబ సోదరుల సమస్యలను దగ్గర నుంచి చూశానని, వారి కోరిక మేరకే కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించామని లోకేశ్ గుర్తుచేశారు. కురుబల ఆరాధ్య దైవమైన బెర్రప్ప గుడులను టీటీడీ సహకారంతో నిర్మిస్తామని, పూజారులకు గౌరవ వేతనం అందించేందుకు త్వరలోనే జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కురుబ కమ్యూనిటీ భవనాలను రాబోయే 12 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. గొర్రెల పెంపకందారుల కోసం షెడ్ల నిర్మాణం, బీమా సౌకర్యం, దాణా, మేత భూముల సమస్యలను పరిష్కరించి వారి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**అనంతపురం జిల్లాకు రుణపడి ఉంటాం**

టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని లోకేశ్ అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌ను మూడుసార్లు, హరికృష్ణను ఒకసారి, బాలకృష్ణను మూడుసార్లు గెలిపించిన ఘనత ఈ జిల్లాదేనని గుర్తు చేసుకున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భైరవానితిప్ప ప్రాజెక్టును టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, జిల్లాలో హార్టికల్చర్‌కు చేయూతనిచ్చి తలసరి ఆదాయంలో రాష్ట్రంలో మూడో స్థానానికి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా జిల్లాలో సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థ లైసెన్సు పునరుద్ధరణకు కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.

**టీడీపీతోనే కురుబలకు రాజకీయ గుర్తింపు**

టీడీపీ హయాంలోనే కురుబ సామాజిక వర్గానికి రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్ర్యం వచ్చిందని లోకేశ్ అన్నారు. కురుబ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.300 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఎస్.రామచంద్ర రెడ్డి, బీకే పార్థసారధి, నేటి మంత్రులు సవిత, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు వంటి ఎందరో కురుబ నేతలను టీడీపీ ప్రోత్సహించిందని వివరించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి పాలన చూశామని, బీసీలపై దాడులు జరిగాయని విమర్శించారు. అందుకే ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కురుబ సవిత, పయ్యావుల కేశవ్, ఎంపీలు పార్థసారధి, బస్తిపాటి నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతి నిధులు, కురుబ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ మొదలైతే ఆగదు



**మొదటిపేజీ తరువాయి** – మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్దరామయ్యను కోరినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. "ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు.స్మగ్లర్లు స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై పోలీసుల ప్రత్యేక ఆంక్షలు




**మొదటిపేజీ తరువాయి** – ఆదేశించారు. ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు



**మొదటిపేజీ తరువాయి** – మాట్లాడారు.ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అందరూ భావించారని, కానీ అక్కడ బీజేపీ గెలుపొందిందని గుర్తు చేశారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు.ఇతర రాష్ట్రాలలోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చినట్లు తెలిపారు. బీహార్‌లో తమకు బలం లేని చోట బీజేపీ ఓట్లను తొలగించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆధారాలతో సహా ఈసీని ప్రశ్నించారని, కానీ ఎలాంటి సమాధానం రాలేదని విమర్శించారు. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నామని, ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగిందని అన్నారు.మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హర్యానాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని గుర్తు చేశారు.

## '48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వండి'



**మొదటిపేజీ తరువాయి** – 48 మంది ఎమ్మెల్యేల తీరుపై ఆయన సీరియస్‌గా స్పందించారు. ఈ విషయంలో ఏమాత్రం ఉపేక్షించవద్దని, సంబంధిత ఎమ్మెల్యేలందరికీ తక్షణమే నోటీసులు జారీ చేయాలని పార్టీ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.ప్రజలతో మమేకమవుతూ, ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొన్నప్పుడే ప్రభుత్వ ఉద్దేశాలు నెరవేరతాయని, పాలనా వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులే ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండటం సరికాదని హితవు పలికారు.ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరాలంటే ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వారి నిర్లక్ష్యం వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని సీఎం పేర్కొన్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో, ప్రభుత్వ కార్యక్రమాలకు గైర్హాజరైన 48 మంది ఎమ్మెల్యేలకు పార్టీ కార్యాలయ సిబ్బంది త్వరలోనే నోటీసులు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## సీఎం రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది



**మొదటిపేజీ తరువాయి** – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను "తాట తీస్తా, తొక్కుతా" అంటూ సీఎం హెచ్చరించడాన్ని ఆమె తప్పుబట్టారు. సీఎం వాడిన భాష వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా ఉందని ఘాటుగా విమర్శించారు.'జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన కవిత, హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. మాట తప్పింది మీరు. అలాంటప్పుడు వారి తాట, తోలు తీస్తామని అనడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిలబడిన వారిపై మీ వీరంగమా?" అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు.ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి, యాజమాన్యాలను బెదిరించే ధోరణి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తాము అండగా ఉంటామని, వారి తరఫున పోరాడతామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, బెదిరింపులతో కాదని హితవు పలికారు.

## బెంగళూరు పరప్పన జైలులో ఫోన్లు మాట్లాడుతూ, టీవీలు చూస్తున్న ఖైదీలు!



**మొదటిపేజీ తరువాయి** – నిబంధనలకు విరుద్ధంగా సరదాగా గడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖైదీలు మొబైల్ ఫోన్లు వాడుతున్నారని, టీవీలు చూస్తున్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్స్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. శిక్షలు పడినప్పటికీ ఖైదీలు కొందరు నిబంధనలకు విరుద్ధంగా గడుపుతున్నట్లు సమాచారం. 1996-2022 మధ్య 20 మంది మహిళలపై అత్యాచారం చేసి, వారిలో 18 మందిని హత్య చేసిన కేసులో దోషిగా తేలిన ఉమేశ్‌కు తొలుత కోర్టు మరణశిక్ష విధించింది. అయితే, సుప్రీంకోర్టు దానిని 30 ఏళ్ల కఠిన కారాగార శిక్షగా మార్పు చేసింది. ఇదే జైలులో ఉన్న ఉమేశ్ మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతున్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. జైలు లోపల రెండు ఆండ్రాయిడ్ ఫోన్లు, ఒక కీప్యాడ్ మొబైల్‌ను ఉమేశ్ వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. అతడిని ఉంచిన జైలు సెల్‌లో టీవీ కూడా ఉన్నట్లు సమాచారం. నటి రన్యా రావు బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టైన తరుణ్ రాజు కూడా జైల్లో మొబైల్ ఫోన్ వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, అతడిని ఉంచిన సెల్‌లో వంట కూడా చేసుకుంటున్నాడని తెలుస్తోంది. పలువురు ఇతర ఖైదీలు కూడా మొబైల్ ఫోన్లు ఉపయోగిస్తున్నట్లు సమాచారం. వీటికి సంబంధించిన వీడియో క్లిప్స్ వైరల్ కావడంతో జైలులో భద్రతా లోపాలు వెలుగుచూశాయి. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. దీనిపై దర్యాప్తునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు




**మొదటిపేజీ తరువాయి** – పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయని కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించింది. మొత్తం 19 రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి.ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా వెల్లడించారు. శీతాకాల సమావేశాల నిర్వహణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు."పార్లమెంటరీ వ్యవహారాల అత్యవసర పరిస్థితులకు లోబడి, డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతి ఆమోదించారు" అని కిరణ్ రిజిజు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో సమావేశాల నిర్వహణకు మార్గం సుగమమైంది. త్వరలోనే ఈ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించనుంది.

# వందేభారత్ రైలు ప్రారంభోత్సవంలో ఆర్ఎస్ఎస్ గీతం

**తీవ్రంగా స్పందించిన కేరళ సీఎం**

**జాతీయ సంస్థలను సంఘ్ పరివార్ రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆరోపణ**

**విమర్శల నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టును తొలగించిన రైల్వే**



ఈ ఘటనపై సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ కూడా తీవ్ర విమర్శ

కొత్తగా ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభోత్సవంలో పాఠశాల విద్యార్థులతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) గీతాన్ని పాడించడంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగ సూత్రాలను బాహాటంగా ఉల్లంఘించడమేనని, అత్యంత ప్రమాదకరమైన చర్య అని ఆయన అభివర్ణించారు. సంఘ్ పరివార్ రాజకీయాలతో రైల్వే వంటి జాతీయ సంస్థల స్థాయిని దిగజార్చుతున్నారని ఆయన ఆరోపించారు.శనివారం ఎర్నాకులం నుంచి బెంగళూరుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాఠశాల విద్యార్థులు ఆరెస్సెస్ గీతాన్ని ఆలపించారు. ఈ దృశ్యాలతో కూడిన వీడియోను దక్షిణ రైల్వే తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. అయితే, దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ఆ పోస్టును తొలగించింది.ఈ ఘటనపై సీఎం పినరయి విజయన్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఎర్నాకులం-బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవంలో విద్యార్థులతో ఆరెస్సెస్ గీతాన్ని పాడించడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నాను. విద్వేషాన్ని, మతతత్వ భావజాలాన్ని ప్రచారం చేసే సంస్థ గీతాన్ని అధికారిక కార్యక్రమంలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధం" అని పేర్కొన్నారు. "ఈ వీడియోను సోషల్ మీడియాలో పంచుకోవడం ద్వారా జాతీయ సంస్థలు సంఘ్ పరివార్ రాజకీయాలకు ఎలా బలైపోతున్నాయో రైల్వే అధికారులే బయటపెట్టారు. ఒకప్పుడు లౌకిక జాతీయ వాదానికి ప్రతీకగా నిలిచిన రైల్వే, ఇప్పుడు మత తత్వ భావజాలాన్ని చొప్పించే సాధనంగా మారుతోంది. ఈ ప్రమాదకర చర్యను లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమై ప్రతిఘటించాలి" అని ఆయన పిలుపునిచ్చారు.సీపీఎం రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిట్టాస్ కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. "వందే భారత్ ప్రారంభో త్సవాన్ని పూర్తిగా రాజకీయం చేశారు. ఇందులో ఆరెస్సెస్ గీతాన్ని ప్రధానంగా చేర్చడం ద్వారా భారతీయ రైల్వే కొత్త అధమస్థాయికి దిగజారింది. కొత్త సర్వీసుల ప్రకటనలు కూడా రాజకీయ ఆర్భాటంగా మారి, ప్రజాప్రతినిధులను పక్కనపెడు తున్నాయి" అని ఆయన విమర్శించారు. టీవీ ఛానళ్లలో ప్రసారమైన దృశ్యాల్లో విద్యార్థులు రైలులో ఆరెస్సెస్ గీతం పాడుతున్నట్లు స్పష్టంగా కనిపించింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 09-11 - 2025

# రాజన్న కళ్యాణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు




**నవంబర్ 8 (తెలంగాణ సేన) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కల్యాణోత్సవాన్ని నిర్వహించారు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు, తుమ్మల నరేంద్ర చౌదరి రమాదేవి దంపతులు అందజేశారు.

## ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న జి బి రాజు గుప్తా



**నవంబర్ 8 (తెలంగాణ సేన) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ వాసవి క్లబ్ కార్యాలయంలో శనివారం ఆర్యవైశ్య ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ప్రధానం చేశారు, అందులో హైదరాబాద్ కు చెందిన ఆర్యవైశ్య సీనియర్ జర్నలిస్ట్ జి బి రాజుకు తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ అయోధ్య రెడ్డి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రావు,వాసవి క్లబ్ ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డు, మెమెంటో అందజేసి చిరు సన్మానం చేశారు ఈ సందర్భంగా జి బి రాజు గుప్తా మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం వాసవి క్లబ్ అని, సమాజ సేవలో ముందు వరుసలో ఉంటున్న వాసవి క్లబ్ రాబోయే కాలంలో సేవలు మరింత విస్తృతం చేయాలని కోరుకుంటూ, ఆర్యవైశ్య జర్నలిస్టులకు సన్మానం చేయడం గర్వంగా ఉందని అన్నారు

## నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాష్ట్ర ప్రభుత్వ విప్



**నవంబర్ 8 (తెలంగాణ సేన) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచించారు. మినిస్టర్ క్వాటర్స్ లోని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసంలో సిరిసిల్ల నియోజకర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎర్రగడ్డ డివిజన్ లో ప్రతి గడపకు చేరవేయాలని సూచించారు.

## నిషేధత గుడుంబా పట్టివేత

### వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం



**వేములవాడ, నవంబర్ 8 (తెలంగాణ సేన) :** వేములవాడ రూరల్ మండలం వట్టెంల వద్ద వాహన తనిఖీ లో భాగంగా నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన పల్లెపు మల్లేశం వద్ద నుండి నిషేధిత 3 లీటర్ ల గుడుంబా మరియు మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయటం జరిగింది.

## వీధి కుక్కలతో భయాందోళన గురవుతున్న గ్రామస్తులు.

### కుక్క కాటు లేని బాధితులు లేరు.. కుక్క కాటులేని కాలనీ లేదు




**తెలంగాణ సేన నవంబర్ 08 ( బాసర ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా :-బాసర మండలంలో వీధి కుక్కలను చూసి చిన్నారులు,వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారు. కాలి నడకన వెళ్లే కాలనీవాసులు ఎటునుంచి ఏ పిచ్చికుక్క వస్తుందోనని బిక్కుబిక్కుమంటున్నారు. గత మూడు రోజుల క్రితం ఓ పిచ్చికుక్క గ్రామానికి చెందిన సికిందర్ తన కూతురుపై పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ ఘటన మరవక ముందే బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోర్వ శ్యామ్ నిన్న రాత్రి స్టేషన్ నుండి బస్టాండ్ మీదుగా ఇంటికి బయలుదేరే క్రమంలో బైక్ వెళుతున్న ద్విచక్ర వాహనానికి సుమారు 10 కుక్కలకు పైగా అడ్డుపడడంతో బైక్ నుండి కింద పడి తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఇప్పటికైనా గ్రామ వి డి సి,అధికారులు స్పందించి పిచ్చి కుక్కల బెడదను నివారించాలని బాధితులు కోరుతున్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**నవంబర్ 8 (తెలంగాణ సేన) :** హైదరాబాద్ లోని ఎర్రగడ్డ డివిజన్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### బాలానగర్ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం పరిశీలన



**వేములవాడ, నవంబర్ 8 (తెలంగాణ సేన) :** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# బాసర ఆర్జీయూకేటీలో ప్రపంచవ్యాప్త దాతృత్వ సంస్థ ప్రతినిధులతో సమావేశం





**తెలంగాణ సేన నవంబర్ 08 ( బాసర ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా :-బాసర రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ వైస్ ఛాన్సర్ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఏబి క్యాంపస్ లో ఎస్పిపి ఇండియా కోల్కతా చాప్టర్ మరియు ఆటోమిక్ ఫిలాంత్రోపీ అనే సంస్థలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కార్పొరేట్ నాయకత్వం, సామాజిక బాధ్యతారంగంలో వ్యవస్థాపకత, మహిళా నాయకత్వం, అభివృద్ధి రంగంలో వృత్తి మార్గాలు వంటి అంశాలపై అవగాహన కొరకు విద్యార్థులు పలు అంశాలను తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని స్కిల్ ప్లస్ మరియు స్కిల్-ఇన్-విలేజ్ విస్తృత ఓడంబడికలో భాగంగా తాము పర్యటించినట్లు అదేవిధంగా నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్ మరియు డల్లాస్లోని టెక్సాస్ విశ్వవిద్యాలయం వంటి సంస్థలతో ఉన్న అనుభవాలకు సంబంధించిన విషయాలపై కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్పిపి ఇండియా సిఈఓ స్నిగ్ధా, ఆటోమిక్ ఫిలాంత్రోపీ కార్యనిర్వాహక డైరెక్టర్ ఎరికా క్లైరే యేగర్, ఆర్జీయూకేటీ ఈసెల్ అంకుర సంస్థల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మిడ్ మానేరు డ్యాం రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించండి

### పర్యటకులకు ఇబ్బంది లేకుండా చూడండి

### మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 8 (తెలంగాణ సేన) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం మిడ్ మానేరు డ్యాం ఇక్కడ కొదురుపాక నుంచి డ్యామ్ మీదుగా వెళ్లే రోడ్డు ఏదైతే ఉందో రోడ్డు కిరువైపులా పిచ్చి చెట్లు ఉండడం వల్ల ఇటు పర్యటకులకు, ఈ దారిన వెళ్లే గ్రామాల ప్రజలకు కూడా ఇబ్బందిగా మారింది. మిడ్ మానేరు సంబంధించిన ప్రత్యేక అధికారులు కానీ, జిల్లా స్థాయి కలెక్టర్ యంత్రాంగం అధికారులు కానీ ఈ రోడ్డు వెంబడి ఉన్న చెట్లను తొలగించి పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా చూడాలని మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రభుత్వ శాఖ అధికారులకు పత్రికా ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## ముధోల్ లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**ముధోల్:08నవంబర్(తెలంగాణ సేన న్యూస్):** మండల కేంద్రమైన ముధోల్ లోని కొత్త బస్టాండ్ సమీపంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ రావుల గంగారెడ్డి ఆధ్వ ర్యంలో కార్యకర్తలు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకొని స్వీట్లు, మిఠాయిలను పంచుకొని, సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు.రైతాంగానికి,విద్య,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అభ్యున్నతికి నిరంతరంగా కృషి చేస్తున్నారన్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ పటేల్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, పతంగి కిషన్, రావుల శ్రీనివాస్, లోలం మురళి,యాదవ్,దిగంబర్ ,కార్యకర్తలు తదితరులున్నారు..

## సబ్బండ ప్రజల మదిలో పదిలమైన రేవంతన్నకు దీవెనలు

### టీపీసీసీ కోఆర్డినేటర్ కొప్పుల మధు



**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్ :** మల్లాపూర్ గ్రామ%శీ%లోని రేషన్ దుకాణ%శీ%లో సన్న బియ్యం పంపిని చేస్తున్న డీలర్ మరియు గ్రామంలోని లబ్ధిదారులతో మాట్లాడిన టిపిసీసీ కో ఆర్డినేటర్ కొప్పుల మధు. రేషన్ సన్నబియ్యం ఇవ్వడంపై లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూన్నారని తెలంగాణ రాష్ట్రములో సన్నాబియ్యం కార్యక్రమం ఒక చారిత్రక%శీ% అని రేషన్ సన్నబియ్యం తీసుకుంటున్న సబ్బండ వర్గాల పేదకుటుంబాలు నిండు మనుసుతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకుంటున్నారని గౌరవ మాన్యశ్రీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆచార్యులకు నిరంతర ప్రశిక్షణ వర్గ



**ముధోల్:08నవంబర్(తెలంగాణసేన న్యూస్). :** శ్రీ సరస్వతి విద్యాపీఠం నిర్మల్ జిల్లా స్థాయి ఆధ్వర్యంలో ఆచార్యుల ని రంతర ప్రశిక్షణ వర్గను శనివారం మండల కేంద్రమైన శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ నిరంతర ప్రశిక్షణ వర్గాకి జిల్లాలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలల నుండి 150 మంది ఆచార్యులు పాల్గొన్నారు. ఈ వర్గాలు పలు అంశాల పైన శిక్షణ పొందారు ఆచార్యులు కృత్యాలు, ప్రయోగాలు, ప్రదర్శనలు, క్షేత్ర పర్యటనలో ద్వారా విద్యా బోధన చేస్తూ మెలుకువలను నేర్చుకు న్నారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి గోపాల్ కిషన్ మాట్లాడుతూ... శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆచార్య లకు నిరంతర ప్రశిక్షణ వర్గాను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ తదితర విషయాల పైన నేర్చుకోవడం జరుగుతుందన్నారు. విద్యాపరమైన అంశాలలో చార్యులకు గల సందేహాలను నివృతి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు రవీంద్రనాథ్ పాండే, పాఠశాల ఆచార్యులు సారథి రాజు, పాఠశాల సమితి, ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు..

# ఉద్యమ స్ఫూర్తిని నింపిన వందేమాతరం

### - గేయానికి 150 యేళ్లు

### -ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గేయాలపన


**ముధోల్: 08నవంబర్ :తెలంగాణ సేన న్యూస్.:** దేశ స్వాతంత్రాన్ని ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి వందేమాతరం గేయానికి 150 యేళ్లు గడిచాయి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వందేమాతరం గేయానికి 150 యేళ్లు పురస్కరించుకొని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో కార్యాలయాలు ఆయా యూత్ సంఘాల ఆధ్వర్యంలో వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఒక్కసారి ఆలపించడంతో దేశభక్తి ఔన్నత్యానికి నిదర్శనంగా కనిపించింది.ఆనాటి స్వతంత్ర ఉద్యమంలో పోరాడిన నాయకులకు స్ఫూర్తిని నింపేందుకు గేయ రచయిత బంకింగ్ చంద్ర చటర్జీ తన వాక్యాలలో గేయాన్ని రచించి ఆలపించాడు. పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో గేయాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.

**పాఠశాలల్లో వందేమాతరం : అసంవార్ సాయి నాథ్ (రబీంద్ర హై స్కూల్ ప్రిన్సిపాల్ )**

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వందేమాతరం గేయానికి 150 యేళు కావడంతో ఆలపించాలని ఆదేశాలను జారీ చేసింది. రవీంద్ర



హైస్కూల్లో విద్యార్థులందరూ సామూహికంగా గేయాన్ని ఆలపించారు. మా పాఠశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం వందేమాతరం గేయాన్ని ఆలపిస్తాం.



## ఆర్ ఎం పీ ల సేవలు విస్మరించడం తగదు

బైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్



**బైంసా:నవంబర్ 08:తెలంగాణ సేన న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్సలను నిర్వహిస్తున్న ఆర్ఎంపీల సేవలను ప్రభుత్వం విస్మరించడం తగదని బైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ అన్నారు, కుబీర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్.ఎం.పి అసోసియేషన్ సమావేశంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానించిన సందర్భంగా మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో సూచించిన మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపి పి.ఎం.పి లకు శిక్షణను అందించి గుర్తింపుతో పాటు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో కుబీర్ మండల అధ్యక్షులు గంధం పోశెట్టి, బైంసా మండల అధ్యక్షులు కదం అర్జున్ పటేల్, మాజీ అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు సుదర్శన్, కార్యదర్శి లక్ష్మణ్, దత్తు సింగ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు,

## ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న గుడాల శేఖర్ గుప్తా



**తెలంగాణసేన :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ వాసవి క్లబ్ కార్యాలయంలో శనివారం ఆర్యవైశ్య ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ప్రధానం చేశారు, అందులో భాగంగా గజ్వేల్ నియోజక వర్గం టి జె యు అధ్యక్షుడు గుడాల శేఖర్ గుప్తకు తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ అయోధ్య రెడ్డి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రావు,వాసవి క్లబ్ ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డు, మెమెంటో అందుకున్న గుడాల శేఖర్ గుప్త మాట్లాడుతూ,వాసవి క్లబ్ సేవలు అభినందనీయం అని జర్నలిస్టులను గుర్తించి సన్మానం చేయడం సంతోషంగా ఉందని సేవకు ప్రతిరూపం వాసవి క్లబ్ అని అన్నారు

## కరాటే విజేత సాయికుమార్ అభినందించిన స్వయం హెూమ్స్ ఎం.డి. జంగయ్య యాదవ్



**సికింద్రాబాద్, నవంబర్ 8 :** మూడోసారి అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో విజేతగా నిలిచిన ఎం.సాయి కుమార్ ను పలువురు అభినందించారు. హబ్సిగూడలోని స్వయం హెూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.జంగయ్య యాదవ్ శనివారం తమ కార్యాలయంలో సాయికుమార్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. 33 ఏళ్ల వయసులో 33 పోటీలలో పాల్గొనడం, మూడుసార్లు అంతర్జాతీయ పోటీలలో విజేతగా నిలిచి బంగారు పతకాలు సాధించి భారతదేశ ఖ్యాతిని మరింత పెంచిన సాయికుమార్ నేటితరం యువకులకు ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. సంస్థ మేనేజర్ తిరుపతి, సిబ్బంది లక్ష్మి, జ్యోతి, మార్కెటింగ్ మేనేజర్ దామోదర్ పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు:



**తెలంగాణ సేన న్యూస్ :మిడ్జిల్ :** ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని మిడ్జిల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, సీఎం రేవంత్ రెడ్డి గారికి దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నేతలు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరిపారు.

## జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండా సిహెచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్



**మహేశ్వరం/ తెలంగాణసేన :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా.. 282 బూత్ లో పలు కాలనీలోని ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా.. మహేశ్వరం నియోజకవర్గం నాయకులు పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ నాయకులు మల్లేష్ యాదవ్,అల్లే కుమార్ మంత్రి బాలరాజ్,బిసి సెల్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్, రాజు నాయక్,లోకేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్, మాణిక్యము కూడా మాజీ ఎంపీటీసీ వడ్డేమోని దాసు, మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, తోపాటు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హత లేని బిల్డర్లు, నాణ్యతలేని కట్టడాలు..

ఏలాంటి గుర్తింపు లేని బిల్డర్స్ భారీ భవనాలు ఎలా నిర్మిస్తారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్.

గుర్తింపు లేని బిల్డర్స్ వల్ల కూలీల ప్రాణాలు పోయిన సంగతి మర్చారా?





**సికింద్రాబాద్ నవంబర్ 08 (తెలంగాణసేన):** సికింద్రాబాద్ నియోజకవర్గం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక అపార్ట్మెంట్ ని నిర్మాణం చేయాలంటే బిల్డర్ దగ్గర సివిల్ ఇంజనీర్ చదివి ఉండాలి, కనీసం డిప్లమా చేసి ఉండాలి, మూడు సంవత్సరాల అనుభవం ఉండాలి. స్థానిక మునిసిపాలిటీ (రేరా) నుండి జీ.హెచ్.ఎం.సీ అనుమతించిన లైసెన్స్ సదరు భవన నిర్మాణ బిల్డర్ కలిగి ఉండాలి. బహుల అంతస్తు నిర్మాణం చేసే బిల్డర్ తన లైసెన్ కు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు ప్రభుత్వానికి చెందిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసి ఉండాలని రూలు కూడా ఉంది. దీనితో పాటు బహుళ అంతస్తు నిర్మాణం జరిగే సమయంలో కూలీలుగా పనిచేస్తున్న కార్మికుల భద్రత కోసం ప్రతి ఒక్క లేబర్ కి ఇన్సూరెన్స్ చేసి ఉండాలి అనే నిబంధన కూడా ఉంది . ఇవేవీ లేకుండా బిర్లా బిల్డర్లు నిర్మాణాలు చేపడుతున్నారని లేబర్ లైసెన్స్ లేకుండా కూలీ గా పని చేస్తున్న వ్యక్తి ప్రమాదం జరిగి మృతి చెందుతే ఎవరు బాధ్యత వహిస్తారు. ఆ భవనం నిర్మాణం జరుగుతున్న సమయంలో కూలీలుగా పని చేస్తున్న వ్యక్తులకు సదరు బిల్డర్ ఇన్సూరెన్స్ చేయించి ఉండాలి. ఫైర్ సేఫ్టీకి సంబంధించిన ప్రికాషన్ తీసుకోవాల్సిన ఇంగిత జ్ఞానం కూడా లేకుండా నేడు బౌహుళ అంతస్థుల నిర్మాణం చేస్తున్నారని నిర్మాణంలో పూర్తి ప్లాన్ మ్యాపులు కనపడే విధంగా బోర్డు పెట్టాలి. బిల్లర్ అని చెప్పుకునే వ్యక్తులు, చదువురాని తాపీ మేస్త్రీలు కూడా కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తి బిల్డర్లుగా వ్యవహరిస్తుంటే ఆ నిర్మాణ భవిష్యత్తు గాలికి వదిలేయాల్సిందేనా అని, నిర్మాణానికి పిల్లర్ సైజ్ ఎంత ఉండాలి, భూమిలోకి డెప్త్ ఎంతుండాలో తెలియదు. ఇలాంటి అర్హతలేని బిల్డర్లు కూడా భవనాలు నిర్మిస్తే వారి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేసారు . స్థానిక బిల్డింగ్ బైలాస్ పాటించాలి. సంబంధిత అధికారులు అనుమతులు ఇచ్చిన ప్లాన్ వరకు మాత్రమే నిర్మాణం చేయాలి. కానీ బిల్డర్లు తమ కిష్టానుసారంగా రెండు ఫ్లోర్లు పర్మిషన్ తీసుకొని అదనంగా 5, 6 ఫ్లోర్ల వరకు నిర్మాణాలు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ మురామేస్త్రిలు నిర్మిస్తున్న భవనానికి ఒక ఫైర్ సేఫ్టీ ఉండదు. ఇంకా శానిటేషన్, బిల్డింగ్ స్ట్రక్చర్ సేఫ్టీ ప్రామాణికాలు పాతించరు. కానీ తమకిష్టానుసారంగా కదుతూపోతే ఏదైనా ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యుత వహిస్తారు.అని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నకిలీ బిల్డర్ల పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని గతం లో నిర్మాణం జరుగుతున్న సమయంలో ప్రాణాలు కోల్పోయిన కూలీల కుటుంబాల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఏదో చిన్న ల్యాండ్ ఒకటి చూసుకొని, 60,70 గజాల్లో ఐదు ఆరు ఫ్లోర్లు నిర్మించడం వల్ల, ఆ కాలనీల, ఆ బస్తీల పరిస్థితి ఏంటి.అసలే మన డ్రైనేజీ వ్యవస్థ ఎన్నో ఏళ్ల క్రితం తయారు చేసినవి. ఇక వర్షాలు పడ్డప్పుడు అయితే ఆ నీళ్లు ఎటు పోవాలో తెలియక కాలనీలనే ముంచేస్తున్నాయి. ఈ తప్పిదం ఎవరిది ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఇష్టానుసారంగా నిర్మాణాలు చేస్తున్న మేస్త్రీలు నేడు బిల్డర్ లము అని చెప్పుకునే నకిలీ బిల్డర్లది కాదా . అందుకోసమే ప్రభుత్వం ఇలాంటి అర్హత లేని నకిలీ బిల్డర్ల పై నిఘా ఏర్పాటు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తనకిష్టానుసారంగా నిర్మాణాలు చేస్తున్న ఈ నకిలీ బిల్డర్లను ఆపకపోతే పట్టణ సుందరీ కరణ డిపార్ట్మెంట్ ఉందని ఇంకా ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సంబంధిత అధికారులు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# జూబ్లీహిల్స్ లో తారాస్థాయికి చేరిన ఎన్నికల ప్రచారం

నేటితో ముగియనున్న ప్రచారం

మూడు పార్టీల అగ్ర నేతల ముమ్మర ప్రచారం



**నవంబర్ 8 , హైదరాబాద్, తెలంగాణసేన ::** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఆదివారంతో ఎన్నికల ప్రచారానికి గడువు ముగియనున్న నేపథ్యంలో కాంగ్రెస్ బారాస భాజపా పార్టీలకు చెందిన ప్రచార రంగంలో దిగారు. ఇంటింటికి తిరుగుతూ మహిళలు బొట్టు పెట్టి ప్రచారం సాగిస్తుండగా మరొకవైపు మూడు పార్టీలకు చెందిన అగ్ర నేతలు రోడ్డు షోలు నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారంలో మునిగి తేలుతున్నారు ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు మంత్రులకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యత అప్పగించగా మల్లీ సీతక్క కొండ సురేఖ బట్టి విక్రమార్క ఉత్తంకుమార్ రెడ్డి శ్రీధర్ బాబు ముమ్మరంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం సాగిస్తున్నారు. దీనికి దీటుగా బారాస అభ్యర్థి సునీత గెలుపు కోసం బారాస నాయకులు కేటీఆర్, ఈ హరీష్ రావు , దయాకరరావు మల్లారెడ్డి తదితరులు పెద్ద ఎత్తున ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడి రెండేళ్ల కాలంలో ఇచ్చిన 420 గ్యారంటీలు అమలు చేయడంలో విఫ్లమయ్యారంటూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజల్ని చైతన్య పరుస్తున్నామని బారాస నాయకులు తెలిపారు మాగంటి గోపీనాథ్ మూడుసార్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా విజయం సాధించి జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి బారాస నాయకులు వివరిస్తూ ప్రజల్ని చైతన్య పరుస్తున్నారు. రోడ్ షో లు కేటీఆర్ హరీష్ రావు పాల్గొంటూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థి ను గెలిపిస్తే బుల్డోజర్లు జూబ్లీహిల్స్ లో దిగుతాయని ప్రజల్ని చైతన్య పరుస్తున్నారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరిట పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డుపాలు చేశారంటూ కేటీఆర్ హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రంగా విమర్శలు చేస్తూ ప్రజాక్షేత్రంలోకి వెళ్తున్నారు. ఒకవైపు మాగంటి గోపీనాథ్ ఎమ్మెల్యేగా మూడుసార్లు విజయం సాధించి జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని వివరిస్తూ మరొకవైపు మాగంటి సునీతను ఆశీర్వదించాలంటూ ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు. వీరికి తోడు భాజాప సైతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారాన్ని చేస్తున్నారు. అగ్ర నేతలు కిషన్ రెడ్డి బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్రావు మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ, ఈటెల రాజేందర్ రఘునందన్ రావు తదితరులు భాజపా అభ్యర్థి దీపక్ రెడ్డి గెలుపు కోసం పోటాపోటీగా ప్రచారం సాగిస్తున్నారు. ఈ నెల 11న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో భాజపా నాయకులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు ఇచ్చిన నిధులను చేపడుతున్న అభివృద్ధి పనులను రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు ఐదు కిలోల బియ్యం రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలకు నిధుల కేటాయింపు జాతీయ రహదారుల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమ తమ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం శ్రమిస్తున్నాయి. వీరికి తోడు ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గులాబీ నేత కేసిఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్రావు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ ప్రజల్లోకి వెళ్లి తమ తమ పార్టీల అభ్యర్థులు తీరా వెనుక విజయం కోసం చేస్తున్నారు. మూడు పార్టీలు ఓటర్ శాతం పెరగడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈనెల 14 న అభ్యర్థుల భవితవ్యం తేలనుంది

# నేడు నకిరేకల్ లో జరిగే సిపిరెడ్డి 41 వ వర్ధంతి సభ

పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణలో సిపిఐ(ఎం.ఎల్)చంద్రపుల్లారెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ

ఒకవైపు సిపి నామస్మరణ, మరోవైపు నీలం రాంచంద్రయ్యపై తప్పుడు వ్రాతలకు పాల్పడిన ఆంధ్రప్రదేశ్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ద్వంద విధానాలకు ఖండన.

కర్నూలు జిల్లా, బొల్లవరంకు చెందిన నీలం తిరుపాలు నిఖార్సయిన విప్లవ కారుడని స్పష్టం చేసిన ఇఫ్టూ నేత షేక్ షావలి.



**నవంబర్ 8 నల్గొండ, తెలంగాణసేన :** నల్గొండ జిల్లా, నకిరేకల్ టౌన్, గుడిపాటి ఫంక్షన హాల్ లో 2025, నవంబర్-9, ఆదివారం రోజు జరిగే భారత విప్లవ ప్రతిఘటనోద్యమ నేత, గోదావరిలోయ ప్రతిఘటన పోరాట నిర్మాత, ఆచరణవాది అయిన అమరవీరుడు కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని పీడిత విప్లవ ప్రజానీకానికి సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి బుద్ద సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం రోజు, సూర్యపేటలోని శ్రీశ్రీ నగర్-నెహ్రూ నగర్ లో పార్టీ కేంద్ర కమిటీ నవంబర్ 1 నుండి 30 వరకు గ్రామగ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు, సమావేశాలు నిర్వహించండని ఇచ్చిన పిలుపులో బాగంగా ప్రజా సంఘాల సమావేశం ఏనుగంటి లింగయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా బుద్ధ సత్యనారాయణ ప్రసంగిస్తూ మదుసూదన్ రాజ్, ఫణిభాక్షి, కె.రాంచంద్రన్, వినోద్, సామ అంతిరెడ్డి, సామ పూలక్క, దుబ్బాక సంజీవరెడ్డి, ఎం.వి.ప్రసాద్, వసంతక్క, ఇరుగు భిక్షం లాంటి తదితర వందలాదిమంది కామ్రేడ్స్ తమ అమూల్యమైన ప్రాణాలను నూతన ప్రజాస్వామిక విప్లవం కొరకు దార పోశారని కొనియాడారు. అనంతరం ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పేరుతో నీలం రామచంద్రయ్యపై కాలం మరవని విప్లవ యోదుడు పేరిట రచించిన పుస్తకాన్ని కర్నూలులో నవంబర్-6 న ఆవిష్కరించారని, అందులో అర్థసత్యాలతో కామ్రేడ్ నీలం రాంచంద్రయ్య కథనాన్ని అల్లడాన్ని తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. న్యూడెమోక్రసీ పార్టీ మితవాద రాజకీయాలను కామ్రేడ్ నీలం రాంచంద్రయ్య ఎనాడు బలపరచలేదని, వారి అన్యవర్గదోరణులను ఎండగట్టారని ఐ.ఎఫ్.టి.యు.(ఇఫ్టూ) జాతీయ కన్వీనర్ షేక్ షావలి ప్రకటించారు. న్యూడెమోక్రసీ దివాళకోరు రాజకీయ విధానాలు నిజం గడప దాటక ముందే, అబద్దాలు ఆరు ఊర్లను చుట్టేసి వస్తాయని అని అన్నారు. 1984 కామ్రేడ్ సిపిని రాజకీయంగా ఎదుర్కోలేక, కుట్రపూరితంగా పార్టీ చీలికకు కారకులైన వారే, నేడు కామ్రేడ్ నీలం రాంచంద్రయ్యను ఎత్తుకోవడం వెనుక ఉన్న అవకాశవాద ద్వంద విధానాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతిఘటన పోరాట లైన్ లో ఉద్యమిస్తున్న శ్రేణులకు షేక్ షావలి సూచించారు. మరోవైపు కర్నూలు జిల్లా, బొల్లవరంకు చెందిన ఉమ్మడి ప్రతిఘటన నేత నీలం తిరుపాలుపై ఆపార్టీ పుస్తకంలో బురదజల్లే ప్రయత్నం చేయడాన్ని, వారి అబద్దాల, కట్టుకథలకు పరాకాష్టగా నిలిచిన తిరోగమన విధానాలను తీవ్రంగా ఖండించారు. నీలం రాంచంద్రయ్యతో పాటు పొట్ల రాంనర్సయ్య తధితర ఎందరో కామ్రేడ్స్ తమ ప్రాణాలను ఫణంగా పెట్టి, ప్రతిఘటన పోరాటలైన్ ను సజీవంగా నిలబెట్టిన వారిపట్లనే గాక, మొదటి నుండి విషంచిమ్మే వ్రాతలతో, ప్రచారలతో, తప్పుడు కథనాలతో టన్నులకొద్ది పుస్తకాలు, కరపత్రాలతో కామ్రేడ్ సిపిరెడ్డి వ్యక్తిత్వన్ని, ప్రతిఘటన పోరాటాలను దెబ్బతీసే చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. గత్యంతరం లేక సిపిని, మరోవైపు ప్రతిఘటన పోరాటలైన్ నామస్మరణ చేస్తూనే, అసలైన సిపి వారసులపై నోటితో మాట్లాడుతూ నొసలుతో వెక్కిరించినట్లుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ వ్రాతలను, తప్పుడు కథనాలను విప్లవ ప్రజానీకం తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈపై కార్యక్రమంలో రాసాల వెంకన్న, మరిపల్లి లింగయ్య, శీను తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఆ రెండ్రోజులు 144 సెక్షన్

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి సి సజ్జనార్



**నవంబర్ 8 హైదరాబాద్, తెలంగాణసేన :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఆంక్షలు విధిస్తూ పోలీసు శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రజా శాంతి, భద్రత కోసం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో సెక్షన్ 144 అమల్లో ఉంచుతూ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి.బిసజ్జనార్ తెలిపారు. ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒకేచోట గుమికూడడం నిషేధం.ఈ నిషేధం 200 మీటర్ల పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్లకు వర్తిస్తుంది. పోలింగ్ జరిగే తేదీ నవంబర్ 11న.. ఉదయం 6 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సజ్జనార్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెల్లడించే నవంబర్ 14న.. ఉదయం 6 గంటల నుంచి, నవంబర్ 15న ఉదయం 6 గంటల వరకూ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీస్ శాఖ వెల్లడించింది.జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రజా శాంతి, శాంతి మరియు ప్రశాంతతను కాపాడే ఉద్దేశంతో.. నగర పోలీస్ చట్టం, 1348 (నం.%×శ%) సెక్షన్ 67 (సి) కింద తనకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని ఈ ఆదేశాలను ఇచ్చినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పేర్కొన్నారు. ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు సందర్భంగా.. పబ్లిక్ రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో టపాసులు పేల్చడం, టపాసులు విసరడం నిషేధం అని ఈ నోటీసుల్లో పోలీసులు స్పష్టం చేశారు. పోలీసు శాఖ ఆదేశాలను ఉల్లంఘించిన ఏ వ్యక్తి అయినా ప్రాసిక్యూషన్‌కు గురవుతారని పోలీసులు హెచ్చరించారు.

# ఇక నుంచి సులువుగా దర్శనం టికెట్లు

**ప్రధాన, ముఖ్య ఆలయాల్లో త్వరలోనే కియోస్క్‌లు ఏర్పాటు!**

**ఉద్యోగులు అవసరం లేకుండానే నేరుగా టికెట్లు పొందేలా**

**కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద 100 కియోస్క్‌లు ఏర్పాటుకు**

**ముందుకు వచ్చిన కరూర్ వైశ్యా బ్యాంకు**



రాష్ట్రంలోని ప్రధాన, ముఖ్య ఆలయాల్లో వంద కియోస్క్‌లు ఏర్పాటు చేస్తున్నారు. టచ్ స్క్రీన్ ఉండే వీటి ద్వారా భక్తులు దర్శనం, వివిధ సేవల టికెట్లు నేరుగా పొందవచ్చు. వీటిలో ఎన్ని టికెట్లు కావాలో నమోదు చేసి, డిజిటల్ చెల్లింపు చేస్తే వెంటనే టికెట్లు జారీ చేస్తుంది. ఉద్యోగులు అవసరం లేకుండానే నేరుగా టికెట్లు పొందేలా వీలు కల్పిస్తున్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కరూర్ వైశ్యా బ్యాంకు 100 కియోస్క్‌లను ఉచితంగా సమకూర్చేందుకు ముందుకు వచ్చింది. వాటి ఇన్‌స్టలేషన్, నిర్వహణ అన్నీ కూడా ఆ బ్యాంకే చూసుకోనుంది.ప్రధాన ఆలయాలు అయిన సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి దేవాలయాల్లో ఎనిమిది చొప్పున వీటిని ఏర్పాటు చేస్తారు.ముఖ్య ఆలయాలైన అరసవిల్లి, విశాఖ కనకమహాలక్ష్మి, తలుపులమ్మ, వాడపల్లి, పెనుగంచిప్రోలు, మోపిదేవి, పెదకాకాని, పెంచలకోన, తలకోన, ఈరన్నస్వామి, మహానంది, బేతంచెర్ల మద్దిలేటి నరసింహస్వామి, కసాపురం ఆంజనేయస్వామి, కదిరి లక్ష్మీనరసింహస్వామి, బోయకొండ గంగమ్మ వంటి దేవాలయాల్లో మూడేసి కియోస్క్‌లు ఏర్పాటు చేయనున్నారు.వీటి ద్వారా భక్తులు చేసిన డిజిటల్ చెల్లింపులు జమ అయ్యేందుకు ఆయా ఆలయాల పేరిట ఈవోలు కరూర్ వైశ్యా బ్యాంకులో ఖాతా తెరవాలని కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశించారు.

**స్మార్ట్ ఫోన్ తప్పనిసరి :** భక్తులు 'కియోస్క్' మానిటర్?పై బటన్ క్లిక్ చేసి సేవల వివరాలను తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌లో తెలుసుకోవచ్చు. దర్శనం, అర్చన, ప్రసాదాలు, కానుకలు మొదలైన సేవలు గురించి అందులో కనిపిస్తాయి. 'ప్రసాదాలు' అనే దానిపై నొక్కితే ఆయా ఆలయాల ప్రత్యేక ప్రసాదం వివరాలు వంటివి తెర పై ప్రత్యక్షమవుతాయి. ఏవేవి ఎన్నెన్ని కావాలో అందులో క్లిక్ చేయాల్సి ఉంటుంది.ఆ తర్వాత స్మార్ట్ ఫోన్‌తో డిజిటల్ మానిటర్‌పై స్కాన్ చేస్తే సరిపోతుంది. ఫోన్ నంబరు నమోదు చేయాల్సి ఉంటుంది. ఇష్టమైతే పొందు పర్చవచ్చు, లేదంటే స్కిప్ చేస్తే చేసుకోవచ్చు. భక్తులు ఎలాంటి సేవ పొందాలనుకుంటున్నారో అందుకు సంబంధించిన డబ్బులు డిజిటల్ పద్ధతిలో చెల్లిస్తే టికెట్లను యంత్రం అందిస్తుంది. వీటిని తీసుకున్నాక దర్శనానికి నేరుగా క్యూలైన్‌కు వెళ్లవచ్చు. ప్రసాదాల కోసమైతే కౌంటర్‌కు వెళ్లాలి.ఇప్పటికే తిరుమల లడ్డూ కౌంటర్లలో రద్దీని, అధిక సమయాన్ని తగ్గించేందుకు కియోస్క్‌ల ద్వారా భక్తులు లడ్డూ టికెట్లు తీసుకునే విధానాన్ని టీటీడీ తీసుకొచ్చింది. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ విధానాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. వాస్తవానికి శ్రీవారి లడ్డూ ప్రసాదం అదనంగా పొందాలనుకునే భక్తులు మాత్రం లడ్డూ విక్రయ కేంద్రంలో డబ్బులు చెల్లించి కొనుగోలు చేయాలి. ఈ ప్రక్రియకు అధిక సమయం పట్టడంతో పాటు కొన్నిసార్లు భక్తుల రద్దీ పెరుగుతుంటుంది. ఈ సమస్యను నియంత్రించేందుకు కియోస్క్‌ల ద్వారా లడ్డూలను కొనుగోలు చేసే విధానాన్ని తీసుకువచ్చింది. భక్తుడు తన దర్శన టికెట్ నంబర్‌ను కియోస్క్‌లో నమోదు చేసి తనకు కావాల్సిన లడ్డూల సంఖ్యను ఎంపిక చేసుకోవాలి. యూపీఐ ద్వారా నగదు చెల్లించాలి.

# 'ఆర్థిక ప్రయోజనాల కోసమే సాయం చేశా'!

**కస్టడీలో వెల్లడించిన నిందితుడు రవి**

**కుట్ర వివరాలు రాబడుతున్న పోలీసులు**

**నకిలీ మద్యం కేసులో ఏడుగురిని విచారించిన సిట్**



ఆర్థిక ప్రయోజనాలను ఆశించే తాను నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో జనార్దనరావు, జగన్మోహన్‌రావులకు సాయం చేసినట్లు నిందితుడు రవి విచారణలో వెల్లడించాడు. తనకు ఇద్దరితో పది ఏళ్ల నుంచి పరిచయం ఉందనీ, ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పుడు రుణం ఇప్పించి సాయం చేశారని చెప్పాడు. 5 రోజుల కస్టడీలో భాగంగా సిట్, ఎక్సైజ్ పోలీసులు నిందితుడిని విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌లో విచారించారు.రవితో పాటు మిగిలిన నిందితులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణ్, రమేష్ బాబు, అల్లాభక్ష్‌లను కస్టడీకి తీసుకున్నారు. నెల్లూరులోని కేంద్ర కారాగారంలో ఉన్న రవిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి విజయవాడ తీసుకు వచ్చారు. మిగితా వారికి విజయవాడ జైలు నుంచి తీసుకుని ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించారు. అనంతరం వీరిని ఎక్సైజ్ స్టేషన్‌లో వేర్వేరుగా విచారించారు.డిస్టిలరీ ఏర్పాటులో తోడ్పాటు కోసం ఆఫ్రికాకు: జగ్గయ్యపేటలో తనకు గతంలో పేపర్ మిల్లు ఉందనీ, నష్టాల కారణంగా జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లినట్లు చెప్పాడు. 2023లో జనార్దనరావుతో కలసి తాను గోవా వెళ్లానని విచారణలో అంగీకరించాడు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ యూనిట్ల ఏర్పాట్లలో కీలకంగా వ్యవహరించానని చెప్పాడు.జనార్దనరావుతో పాటు అంగోలా ఎందుకు వెళ్లావని పోలీసులు ప్రశ్నించగా డిస్టిలరీ ఏర్పాటు చేసేందుకు పరిశీలన కోసమే సెప్టెంబరు 25న వెళ్లినట్లు సమాధానమిచ్చాడు. ములకలచెరువు వ్యవహారం బయటకు రాగానే జనార్దనరావు సూచనల మేరకు తాను అతని కంటే ముందే ఇండియాకు వచ్చినట్లు ఇంటరాగేషన్‌లో వివరించాడు. సీసాలకు అంటించే లేబుళ్లను హైదరాబాద్‌లో డిజైన్ చేయించడంలో తిరుమలశెట్టి శ్రీనివాసరావు సాయం తీసుకున్నామని అన్నాడు. లావాదేవీల వివరాలను నిందితుడి ముందుంచి వివరాలను రాబట్టారు. లేబుళ్ల తయారీ చేసిన వారికి చెల్లించినట్లు చెప్పాడు.వచ్చిన సొమ్ములో వాటాలు: తాము ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీలో భాగంగా సీసాల్లోకి మద్యాన్ని నింపామని ఒడిశా కార్మికులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్‌లు వెల్లడించారు. తమను జనార్దనరావు రెండు చోట్ల ఉపయోగించుకున్నాడని చెప్పారు. విద్యాధరపురంలోని శ్రీనివాస వైన్స్‌లో మేనేజ్‌మెంట్ బాధ్యతలను పర్యవేక్షించిన కల్యాణ్ నకిలీ మద్యం సీసాలను విక్రయించాడు. నకిలీ మద్యం సీసాలను ఎవరు సరఫరా చేశారని పోలీసులు ప్రశ్నించగా ఏఎన్ఆర్ బార్ నుంచి జగన్మోహన్‌రావు ఆటోల్లో పంపించేవాడిని అని వివరించాడు. నకిలీ సరకు అమ్మగా వచ్చిన డబ్బులను వాటా పంచుకునే వారమన్నారు.

# బిహార్ తొలిదశలో 65.05శాతం పోలింగ్

**ఫైనల్ ఓటింగ్‌ను వెల్లడించిన ఈసీ**

**తొలి దశ ఓటింగ్**

**తుది పోలింగ్ శాతాన్ని వెల్లడించిన ఎన్నికల కమిషన్**




బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్‌లో ఓటర్ల ఉత్సాహం ఉట్టిపడిందనే చెప్పాలి. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఓటింగ్ శాతం నమోదైంది. శనివారం తొలి దశ పోలింగ్ ఫైనల్ ఓటింగ్ శాతాన్ని ఈసీ వెల్లడించింది. నవంబర్ 6న జరిగిన ఎన్నికలో మొత్తం 65.08 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెల్లడించారు. ఇప్పటివరకు బిహార్‌లో జరిగిన ఏ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇంతటి అధిక ఓటింగ్ నమోదు కాలేదని పేర్కొన్నారు. 2000 ఎన్నికల్లో నమోదైన 62.57 శాతం టర్నౌట్‌ను ఈసారి అధిగమించిందని తెలిపారు.2020 అసెంబ్లీ ఎన్నికల్లో సగటు పోలింగ్ శాతం 57.29 కాగా, 2024 లోక్‌సభ ఎన్నికల్లో అది 56.28 మాత్రమేనని ఎన్నికల కమిషన్ గణాంకాలు చెబుతున్నాయి. అంటే ఈసారి బిహార్ ప్రజల్లో ఓటింగ్‌పై ఆసక్తి గణనీయంగా పెరిగిందని స్పష్టమవుతోంది. పోలింగ్‌లో 7.79 శాతం పెరుగుదల 2020తో పోల్చితే నమోదైందని, లోక్‌సభ ఎన్నికల కంటే 8.8 శాతం ఎక్కువ మంది ఈసారి ఓటు వేశారని అధికారిక నివేదికలు తెలియజేశాయి. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 18 జిల్లాల 121 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగగా, మొత్తం ప్రశాంత వాతావరణంలో పోలింగ్ పూర్తయింది. ఎక్కడా పెద్ద ఎత్తున అశాంతి లేదా రీపోలింగ్ అవసరం రాలేదని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 121 నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లు, 121 జనరల్ అబ్జర్వర్లు సమక్షంలో అన్ని రికార్డులు పరిశీలించగా ఎటువంటి లోపాలు, అక్రమాలు గుర్తించలేదని తెలిపింది."ఫార్మ్ 17 వంటి పత్రాల పరిశీలన పారదర్శకంగా జరగాలని మార్గదర్శకాలు జారీ చేశాం. అన్ని అభ్యర్థులకు సమీక్ష తేదీ, సమయం, స్థలం ముందుగానే తెలియజేశాం. ఎటువంటి ఫిర్యాదులు లేదా రీపోలింగ్ డిమాండ్లు రాలేదు" అని ఎన్నికల కమిషన్ పేర్కొంది. అయితే జిల్లాల వారీగా చూస్తే, ముజఫర్‌పూర్ జిల్లా అత్యధికంగా 71.81 శాతం ఓటింగ్‌తో రికార్డు సృష్టించగా, పట్నా జిల్లాలో అత్యల్పంగా 59.02 శాతం నమోదైంది. దేశంలోని మూడో అత్యధిక జనాభా గల బిహార్‌లో ఓటర్ల భాగస్వామ్యం ఎన్నికల చరిత్రలో మైలురాయిగా నిలిచింది.అయితే రాష్ట్రంలో రెండో దశ పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుండగా, ఆ దశతో మొత్తం ఎన్నికలు ముగుస్తాయి. రెండో దశలో 20 జిల్లాల్లో 122 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. రెండో దశలో ఔరంగాబాద్, జహానాబాద్, గయా, నవాడా, జముయి, భాగల్‌పూర్, పూర్ణియా వంటి జిల్లాల్లో పోలింగ్ జరగనుంది. రెండు దశల పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరగనుంది.2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, జేడీయూ ఆధ్వర్యంలోని కూటమి 125 స్థానాలు గెలుచుకుంది. రాష్ట్రీయ జనతా దళ్, కాంగ్రెస్ ఆధ్వర్యంలోని మహాగఠ్‌బంధన్ 110 సీట్లు దక్కించుకుంది. ఆ ఎన్నికల్లో 75, బీజేపీ 74, జేడీయూ 43 స్థానాలు సాధించాయి. ఈసారి రికార్డు స్థాయిలో నమోదైన పోలింగ్ శాతం, ప్రశాంత వాతావరణంలో పూర్తైన తొలి దశ ఓటింగ్, బిహార్ రాజకీయ భవిష్యత్తు ఏ వైపుకు మళ్లుతుందో చెప్పడానికి వచ్చే వారంలో లెక్కింపు ఫలితాలు కీలకం కానున్నాయి.

# లక్షలు వెచ్చించి ఏం లాభం?



సిరిసిల్ల మార్కెట్ యార్డులో డ్రైయింగ్ యంత్రం ఇది.

రైతులకు వరి కోతల తర్వాత ధాన్యం విక్రయాలకు తీవ్రమైన ఇబ్బందులు తప్పడం లేదు. తేమ శాతం 17లోపు ఉంటే ఏ-గ్రేడుకు రూ.2,389, కామన్ రకానికి రూ.2,369 మద్దతు ధర లభిస్తుంది. లేదంటే కొనుగోలు ధరలో కోతలు ఉంటాయి. తేమ శాతం ఆ మేరకు తగ్గించడానికి అన్నదాతలు పగలంతా ధాన్యం ఆరబెట్టడం, సాయంత్రానికి కుప్పలుగా పోసి రక్షించడం వంటి పనులు చేస్తున్నారు. అకాల వర్షాలకు దేవుడిపైనే భారం వేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.అన్నదాతలను ఈ కష్టాల నుంచి గట్టెక్కించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్‌లో ప్రయోగాత్మకంగా డ్రైయింగ్ యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలోని 192 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వీటిలో ఉమ్మడి జిల్లాల పరిధిలో పెద్ద మార్కెట్ యార్డులకు 2 నుంచి 4 యంత్రాలను అందించింది. కానీ చాలా చోట్ల ఇవి ఉపయోగంలోకే రాకపోవడం గమనార్హం.

3 గంటలు 25 క్వింటాళ్లు : రాజన్న సిరిసిల్ల జిల్లా వట్టెంల ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇటీవల యంత్రం పనితీరుపై అధికారులు అక్కడి రైతులకు అవగాహన కల్పించారు. దీన్ని ట్రాక్టర్ ఇంజిన్‌తో జత చేసి నడిపించాల్సి ఉంటుంది. యంత్రానికి ఉన్న పైపును ధాన్యం కుప్పపై పెట్టాలి. ఇక్కడి నుంచి ధాన్యాన్ని పైపుద్వారా యంత్రం డ్రైయర్‌లోకి తీసుకుంటుంది. యంత్రంలో ముందే ఉష్ణోగ్రతను నమోదు చేయాల్సి ఉంటుంది. అందులో వేడిగాలితో నిర్ణీత తేమ శాతానికి రాగానే మూడు గంటల్లో 25 క్వింటాళ్ల ధాన్యం బయటకు తగినట్లుగా వస్తుంది.ఇందుకోసం 15 లీటర్ల డీజిల్ అవసరమవుతుంది. అంటే దాదాపు రూ.1,500 వరకు ఖర్చవుతుంది. ఈ మొత్తాన్ని రైతు భరించాల్సి ఉంటుంది. ట్రాక్టర్ లేకపోతే సొంత ఖర్చుతో కిరాయికి తెచ్చుకోవాల్సి ఉంటుంది. ధాన్యంలో తేమ 30 శాతం ఉన్నా డ్రైయర్ ఆరబెడుతుంది. తేమ శాతం ఎక్కువ ఉంటే సమయంతో పాటు ఖర్చు కూడా పెరుగుతుంది.డ్రైయర్ల వినియోగాన్ని విస్తృతంగా పెంచేందుకు నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. ట్రాక్టర్ సాయంతో నడిచే యంత్రం కావడంతో రైతన్నలు నేరుగా వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లి వాడుకొనే వెసులుబాటు, సౌకర్యం ఉండాలి. అప్పుడు ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చిన తర్వాతే ఆరబెట్టాల్సిన అవసరం ఉండదు. అవసరమైతే క్షేత్ర స్థాయిలోనే తూకాలు వేసి రైస్ మిల్లులకు తరలించే ఏర్పాట్లు కూడా చేయవచ్చు. ట్రాక్టర్ ఇంజిన్‌తో కాకుండా విద్యుత్తుతో నడిచేవైతే రైతులకు ఖర్చు మరింత తగ్గుతుంది. ధాన్యంలో తాలు గింజలు, చెత్తా చెదారాన్ని శుద్ధి చేయడానికి రైతులు వేర్వేరు యంత్రాలు వినియోగిస్తున్న నేపథ్యంలో అన్నింటికీ కొద్దిపాటి మార్పులతో ఈ అధునాతన యంత్రం ఒకటే ఉపయోగపడేలా తీర్చిదిద్దితే ఇంకా చాలా బాగుంటుంది.



జగిత్యాల చల్‌గల్ మార్కెట్ యార్డులో కవర్‌తో భద్రపరిచిన యంత్రం.

ఒక్కో డ్రైయింగ్ యంత్రాన్ని సామర్థ్యాన్ని బట్టి రూ.14 లక్షల నుంచి రూ.17 లక్షలతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వేములవాడ, సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్ మార్కెట్ యార్డులకు ఒక్కోటి చొప్పున వచ్చాయి.ఉమ్మడి మెదక్, నిజామాబాద్, వరంగల్, నల్గొండ జిల్లాలకు నాలుగు చొప్పున సరఫరా చేశారు. చాలాచోట్ల వాటికి కవర్లు కప్పి వాడకుండా ఉంచారు. కొన్నిచోట్ల పనితీరును రైతులకు నమూనాగా చూపించడం వరకే పరిమితం చేయడం బాధాకరం. రైతుల కోసం ప్రభుత్వం ఈ యంత్రాలను కొనుగోలు కేంద్రాలకు ఉచితంగా సరఫరా చేసిందనే విషయమే చాలా మందికి తెలియదని చెబుతున్నారు.

# కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం

**పెళ్లి కారు బీభత్సం.. ముగ్గురి మృతి**


**కాకినాడ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం**

**పెళ్లి కారు టైరు పేలడంతో అదుపుతప్పి బీభత్సం**

**బస్సు కోసం ఎదురుచూస్తున్న వారిపైకి దూసుకెళ్లిన వైనం**

**ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి**

**మరో ఏడుగురికి తీవ్ర గాయాలు.. వారిలో విద్యార్థులే అధికం**



ఏపీలోని కాకినాడ జిల్లాలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కిర్లంపూడి మండలం సోమవారం గ్రామం వద్ద వేగంగా వెళుతున్న ఓ పెళ్లి కారు అదుపుతప్పి బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారు.వివరాల్లోకి వెళితే.. అన్నవరంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి జగ్గంపేట వైపు వెళుతున్న కారు సోమవారం గ్రామం వద్దకు రాగానే ముందు టైరు ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో కారుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో, రోడ్డు పక్కన బస్సు కోసం వేచి ఉన్న విద్యార్థులు, ఇతర ప్రయాణికులపైకి కారు దూసుకెళ్లింది. అలాగే అక్కడే ఉన్న రెండు ద్విచక్ర వాహనాలను, ఓ రిక్షాను కూడా బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా హాహాకారాలు మిన్నుముట్టాయి.ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రమాద స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేవంత్ కు చంద్రబాబు, స్టాలిన్, సోనియా, రాహుల్, చిరంజీవి, డీకే శుభాకాంక్షలు

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు**

**ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పిన సోనియా, రాహుల్ గాంధీ**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రాజకీయ, సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుంచి కాంగ్రెస్ అగ్రనేతల వరకు పలువురు జాతీయ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అభినందనల సందడి నెలకొంది.కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ స్వయంగా రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఆయనకు విషెస్ తెలిపారు.తెలుగు రాష్ట్రాల నుంచి కూడా రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తమిళనాడు సీఎం స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల, మెగాస్టార్ చిరంజీవి, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తదితరులు సీఎం రేవంత్‌కు విషెస్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ఆయనకు శుభాకాంక్షలు చెబుతున్నారు.

# లెస్బియన్ భాగస్వామి కోసం కొడుకును చంపిన మహిళ

**భార్య ఫోన్ చెక్ చేసిన భర్తకు షాక్**

**మరో మహిళతో సన్నిహితంగా భార్య ఫొటోలు**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త**



మరో మహిళతో అనుచిత బంధం నెరుపుతున్న ఓ మహిళ.. తన బంధానికి అడ్డుగా ఉన్నాడని ఐదు నెలల పసికందును దారుణంగా చంపేసింది. పాలు పడుతుండగా ఊపిరి ఆడక చనిపోయాడని భర్తను నమ్మించింది. అంత్యక్రియలు పూర్తయ్యాక భార్య ప్రవర్తనలో విపరీతమైన మార్పులు చూసి అనుమానించిన భర్త.. ఆమె సెల్ ఫోన్ చెక్ చేయగా మరో మహిళతో తన భార్య అభ్యంతరకర స్థితిలో ఉన్న ఫోటోలు కనిపించాయి. దీంతో కొడుకు మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులను ఆశ్రయించాడు.తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా హొసూర్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కెలమంగళం సమీపంలోని చిన్నట్టి అనే గ్రామంలో సురేష్, భారతి దంపతులు నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు.. ఇటీవలే కుమారుడు పుట్టాడు. బాబు వయసు ఐదు నెలలు. అయితే, మూడు రోజుల క్రితం బాబు చనిపోయాడు. పాలు పడుతుండగా పొలమారి ఊపిరి ఆడక చనిపోయాడని చెబుతూ భారతి కన్నీటిపర్యంతమైంది. బాబు మరణంతో కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగింది. కుటుంబ సభ్యులు కన్నీటితో బాబుకు అంత్యక్రియలు జరిపారు.ఆ తర్వాత భారతి ప్రవర్తనలో మార్పు చూసి సురేష్ అనుమానించాడు. భారతి మొబైల్ చెక్ చేయగా అందులో షాకింగ్ ఫోటోలు కనిపించాయి. భారతి స్వలింగ సంపర్కురాలని, సుమిత్ర అనే మహిళతో అనుచిత బంధం నెరుపుతోందని గుర్తించాడు. దీంతో కుమారుడి మరణం సహజమైందేనా లేక భార్యే చంపేసిందా అనే అనుమానంతో పోలీసులను ఆశ్రయించాడు. సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. భారతి, సుమిత్రలను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. భర్త సురేష్ తో పాటు కుటుంబ సభ్యులందరూ పనికి వెళ్లిన సమయంలో భారతే కొడుకును ఊపిరి ఆడకుండా చేసి చంపేసిందని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ దారుణ సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 09 - 11 - 2025

# సావాసం



"అమ్మగారూ.."రాజమ్మ పిలుపుతో, చేనంతా కలియ చూస్తున్న జానకమ్మ ఉలిక్కిపడింది. "ఈ మిరప చేను మాదే అమ్మగారూ! అరెకరం ఉంటది. మిర్చి ఏరడానికి కూలి మదుసులు దొరుకుతలేరు. అందరి తోటలు ఇప్పుడే కోతకొస్తయి కదా! గందుకని కైకిలికి కొద్దిమందే దొరికింద్రు" అన్నది రాజమ్మ. మిరప తోటలో ఎర్రగా పండిన మిరపపండ్లు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. ఊరికి దగ్గరలోనే ఉన్నది ఆ చేను. "ఏం పని లేకుండ, ఇంటికాడ ఉత్తగనే కూసుంటే ఏం తోస్తది అమ్మగారూ! పాత ఇసయాలన్నీ యాదికొచ్చి గుబులైతుంటది. జర గిట్ల అటు, ఇటు తిరుగుతా ఉంటే మదికి కాస్త ఊరట వస్తది. గందుకనే నిన్ను ఇక్కడికి తోలుకొచ్చిన" అన్నది రాజమ్మ. లింగాపురం చిన్న గ్రామం. అతని కుమారుడైన వరదాచార్యులు కూడా తండ్రితోపాటు గుడికి వెళ్లేవాడు. అలా వెళుతూ అర్చకత్వం, పౌరోహిత్యం నేర్చుకున్నాడు. ఆ ఊరిలో శ్రీవైష్ణవుల కుటుంబాలు, బ్రాహ్మణుల కుటుంబాలు మరో నాలుగు ఉన్నాయి. కాలక్రమేణా దొర ఏర్పాటు చేసిన గుడిమాన్యం, ఊరి రాజకీయాలలో హరించుకుపోయింది. తిరువెంగళాచార్యుల అనంతరం వరదాచార్యులు అర్చకత్వానికి వచ్చేసరికి.. గుడికి వచ్చే ఆదాయం శూన్యమైపోయింది. గుడిలో రోజూ దీపం ముట్టించాలన్నా.. వరదాచార్యులే తన చేతి చమురు వదిలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరదాచార్యులకు జానకమ్మతో వివాహం జరిగిన తర్వాత, కుటుంబ జరుగుబాటే కష్టమైపోయింది. గుడి అర్చకత్వంతోను, పౌరోహిత్యంతోను, ఒక కుటుంబం జీవించగలగడం చాలా కష్టమని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఈలోగా కొడుకు వెంకటాచార్యులు, కూతురు గోదాదేవి జన్మించారు. "ఏమండీ! ఈ అర్చకత్వంతో మనం బతకడం, పిల్లలను చదివించుకోవడం కష్టం అవుతూ ఉంది కదండీ. మన ఊర్లో ఉన్న మన బంధువులు, బ్రాహ్మణ కుటుంబాలు కూడా పట్నానికి వలస పోతున్నారు కదండీ. మనం కూడా పట్నానికి వెళ్లి బతుకుదెరువు వెతుకుందామండీ" అంటూ బతిమిలాడింది జానకమ్మ. "ఈ వరదరాజ స్వామి గుడి, అర్చకత్వం మా తండ్రిగారి కోరిక మేరకు మన కుటుంబానికి లభించిన అదృష్టం. ఇదంతా వదిలేసి, ఇప్పుడు అర్ధంతరంగా వెళ్లిపోతే ఆయన ఆత్మ శాంతిస్తుందంటావా జానకీ " అన్నాడు వరదాచార్యులు. "ఆత్మల శాంతికోసం ఆలోచిస్తే, మన ఆత్మారాముడు ఎలా శాంతిస్తాడండీ? పిల్లలకు రెండు పూటలా కడుపునిండా తిండి పెట్టుకోవాలి కదా? పట్నంలో ఏదో ఒక పని చేసుకొని బతకవచ్చు. ఈ అరుపులకు, అలికిడికి రాజమ్మ బయటికి వచ్చింది. "ఏమైందిరా మల్లిగా! అయ్యగారికి ఏమైంది?" అడిగింది రాజమ్మ. "ఏమోనత్తా! గంట కొట్టుకుంటా కొట్టుకుంటా గట్లనే పక్కకు ఒరిగిపోయిండు. ఎంత పిలిచినా పలుకుతలేడు" అన్నాడు మల్లిగాడు. "అమ్మగారూ పద.. పొయ్యి చూద్దాం" అంటూ జానకమ్మను తీసుకొని వెళ్లింది రాజమ్మ. గుడిలో అచేతనంగా పడి ఉన్నాడు వరదాచార్యులు. రాజమ్మ మల్లిగాణ్ని పంపించి, ఆ ఊర్లో ఉన్న ఆర్ఎంపీ డాక్టరును పిలిపించింది.

డాక్టర్ వచ్చి పరీక్షించాడు.

"ఇది పక్షవాతం స్ట్రోక్ లాగా ఉన్నదమ్మా ! పక్కూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుపోండి" అని చెప్పి వెళ్లిపోయాడు. రాజమ్మ తన భర్తను పిలిపించి, బండి కట్టించి.. అయ్యగారిని పక్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లింది. జానకమ్మ అంటే రాజమ్మకు చాలా ఇష్టం. ఇద్దరూ దాదాపు ఒకే ఈడువారు. దాదాపు ఒకే సంవత్సరం పెళ్లయి అత్తగారింటికి వచ్చారు. ఆ ఇద్దరి మధ్య స్నేహం బాగా అల్లుకుపోయింది. జానకమ్మ శ్రీవైష్ణవుల ఇంటిపిల్ల కాబట్టి.. రాజమ్మ ఆమెను ఎప్పుడూ గౌరవంగా 'అమ్మగారూ' అని పిలిస్తే.. జానకమ్మ ఆప్యాయంగా 'రాజమ్మా!' అని పిలిచేది. రాజమ్మ సహకారంతో వరదాచార్యులకు చికిత్స చేయించింది జానకమ్మ. అతనికి పక్షవాతం అని డాక్టర్లు చెప్పారు. మంచంలో ఉలుకుపలుకు లేకుండా పడి ఉన్న చెట్టంత మనిషిని చూస్తుంటే గుండెలు ఆర్చుకుపోతున్నాయి జానకమ్మకు. ఇంట్లో తిరుగుతున్న ఇద్దరు చిన్నపిల్లలను చూస్తూ ఏం చేయాలో, జీవితాన్ని ఎలా గడపాలో తెలియక దుఃఖ సముద్రంలో మునిగిపోయింది. పూజారి అక్షతలు చల్లి ఆశీర్వచనాలు పలికేవాడు. ఆ సందర్భంలో ఆ భక్తులలో కనిపించే గౌరవ మర్యాదలు చూస్తున్న వెంకటాచారికి, తన తండ్రి ఎంతో గొప్పవాడని, సాక్షాత్తూ భగవంతుడే అన్న తలంపు కలిగేది. తాము ఎంతో గొప్పవాళ్లం కాబట్టే, అలా గౌరవిస్తున్నారని భావన కలిగేది. కానీ, పక్షవాతం వచ్చి మంచాన పడిన తండ్రిని చూస్తూ ఉంటే.. అమ్మ కూలికి వెళ్లి తెచ్చిన జొన్న గటకతో కడుపులు నింపి, ఆకలి తీర్చుకుంటూ ఉంటే.. జీవితంలో మరోకోణం కూడా ఉంటుందని వెంకటాచార్యులకు అర్థమైంది. ఈ గింజలు గట్క వొండు. అయ్యగారికి, ఈ పిల్లలకు ఇంత తినిపించు. బాధపడతా కూసుంటే ఆకలి తీరదు కదా అమ్మా" అంటూ ఓదార్చి వెళ్లిపోయింది రాజమ్మ.

అప్పటికి రెండు రోజులైంది ఆ ఇంట్లో పొయ్యి రాజేసి. జానకమ్మకు ఆ గింజలే అమృతం లాగా అనిపించింది. జొన్న గటక తినడం పిల్లలకు ఎంతో కష్టమైంది. కొడుకు వెంకటాచార్యులు జొన్న గటక చూసి.. "అమ్మా! ఇది మనం తినే అన్నంలాగా లేదు కదమ్మా" అంటూ మొహం విరిచాడు. "నాన్నగారికి ఆరోగ్యం తొందరగా నయం కావాలంటే.. ఈ ఆహారమే ఇవ్వాలని డాక్టరు చెప్పాడు బాబూ. మరి నాన్నగారికి త్వరగా నయం కావాలి కదా నాన్నా" అంటూ నచ్చచెప్పింది జానకమ్మ. కష్టాల ఊబిలో ఉన్న జానకమ్మకు ఎలాగైనా సహాయం చేయాలని అనుకున్నది రాజమ్మ. కానీ ఏం చేయాలో అర్థం కాలేదు. అదే విషయం తన భర్తతో మాట్లాడింది. అతడి సలహా నచ్చింది ఆమెకు.

మర్నాడు రాజమ్మ తాను చేనుకు వెళ్లేటప్పుడు..

"జానకమ్మ గారూ! నాతోపాటు చేనుకు పోదాం రా. ఊరికెనే ఇంట్ల కూసుంటే గుబులుగ ఉంటది" అంటూ తనవెంట చేనుకు తీసుకెళ్లింది. అక్కడ ఒక గంట తర్వాత జానకమ్మకు విసుగు అనిపించింది. రాజమ్మ ఒక గంప తెచ్చి జానకమ్మకు ఇచ్చింది. "నాకు కాస్త సాయం చెయ్యండి అమ్మగారూ! ఈ పండు మిరపకాయలు తెంపి బుట్టలో వెయ్యి. ఏదో పని చేస్తా ఉంటే.. మనసు తెరిపిన పడుతది కదా!" అని ప్రోత్సహించింది. చేనులో కూలోళ్లను చూస్తూ కూర్చుంటే, నిజంగానే విసుగు చెందిన జానకమ్మకు.. కాస్త ఏదైనా పని చేస్తుంటే బావుందు అనిపించింది. తనుకూడా వాళ్లతో పాటు కూలి పనికి వెళుతున్నానని. కానీ, ఆ పని కూడా చేయకపోతే, ఆ కాసిన్ని తిండి గింజలు కూడా దొరకవనే సత్యం కూడా అవగతమైంది ఆమెకు.

ఆ విధంగా జానకమ్మను తన పరిధిలోకి తీసుకొచ్చుకున్నది రాజమ్మ.

"మీలాంటి పెద్దోల్లకు సాయపడితే మాకు పోయిన జన్మల పాపాలు పోతాయట తల్లీ" అంటూ జానకమ్మను తనవెంట కూలికి తీసుకొని పోయేది రాజమ్మ. కాలచక్రం తిరిగి పోయింది. వెంకటాచార్యులు చదువు పూర్తయ్యాక.. ప్రభుత్వ ఉద్యోగం దొరికింది. హాస్పిటల్లో రాజమ్మను చూడ్డానికి వెళ్లిన జానకమ్మ.. తన కిడ్నీని రాజమ్మకు ఇస్తానని చెప్పింది. డాక్టర్లు పరీక్ష చేసి.. ఆమె కిడ్నీ సరిపోతుందని చెప్పారు. కానీ, జానకమ్మకు ఇంట్లోంచి వ్యతిరేకత ప్రారంభమైంది.

వరదాచార్యులు, అతని వియ్యంకుడు పరమేశం దీనిని వ్యతిరేకించారు.

"తక్కువ కులం వాళ్లతో సహవాసం చేయడమే దోషం. నిత్యాగ్ని హోత్రంలాంటి మన శ్రీ వైష్ణవ కుటుంబాలకు, ఆ తక్కువ కులం వాళ్లతో సావాసం ఏమిటి? ఇంతకాలం అడిగేవాళ్లు లేరనేగా! ఇప్పుడు ఈ ఇంటికి పిల్లనిచ్చిన వ్యక్తిగా నేనందుకు ఒప్పుకోను. అసలు ఆ తక్కువ కులం వాళ్లతో స్నేహమే నాకు ఇష్టం లేదు. మనవి సంశ్రయణాలు చేసిన సంప్రదాయ కుటుంబాలు. నిత్యం పూజలు, పునస్కారాలు చేసే శ్రీ వైష్ణవులం. ఈ కుల భ్రష్టతకు నేను ఒప్పుకోను. మనవాళ్లు కిడ్నీలు కూడా అలాంటి వారికి ఇవ్వకూడదు" అంటూ ఒంటికాలు మీద లేచాడు పరమేశం. తన బిడ్డను వెంకటాచార్యులకు ఇచ్చి పెళ్లి చేశాడు కాబట్టి.. ఆ విధంగా తన ఆధిక్యతను నిలుపుకోవాలని అతని ప్రయత్నం. నివ్వెరపోయిన జానకమ్మ.. వెంకటాచార్యుల వైపు చూసింది. ఆమె కళ్లలో నీళ్లు లేవు. గత కాలంలో తాము పడిన కష్టం, రాజమ్మతో ఆమె స్నేహం, రాజమ్మ చేసిన సహాయ సహకారాలు అన్నీ కనిపించాయి వెంకటాచార్యులకు. నెమ్మదిగా లేచి వచ్చి, తల్లి భుజం మీద చేయి వేశాడు. తల్లిని దగ్గరికి పొదువుకున్నాడు. ఆమె నుదుట ముద్దు పెట్టుకున్నాడు.

"మామయ్యా! మీ ఆరాటంలో అర్థం ఉన్నది. కానీ మానవత్వం లేదు. మా నాన్నగారికి జబ్బు చేసి, మంచాన పడి ఉన్న రోజున..ఈ విషయంలో మా అమ్మ ఏ నిర్ణయం తీసుకుంటే, దానికి అందరం బద్ధులమై ఉండాలి. ఇష్టం లేనివాళ్లు ఇప్పుడే వెళ్లిపోవచ్చు" అన్నాడు వెంకటాచారి ప్రశాంతంగా.

తూటాల్లాగా వెలువడిన ఆ మాటలలో ఒక నిర్దిష్టమైన నిర్ణయం కనిపించింది. పరిమళ లోపలికి వెళ్లి బ్యాగు తెచ్చి తండ్రికి ఇచ్చి.. గుమ్మం దాకా సాగనంపి వచ్చింది. చెట్టంత కొడుకు నీకు అండగ ఉన్నడు. ఏడవకుండ్రి. కండ్లు తుడ్సుకోండి!" అన్నది రాజమ్మ. "నీ సావాసమే నాకు కొండంత అండ రాజమ్మా!" అంటూ చీర కొంగుతో కళ్లు తుడుచుకున్నది జానకమ్మ.


నెల్లుట్ల రుక్మిణి

కష్టాల్లో ఉన్నవారికి ఎలాగైనా సాయం చేయాలనే తపన.. మానవ జీవితానికి విలువను తీసుకొస్తుంది. అలాంటి తపనతో ఉన్న ఓ నిరుపేద స్నేహితురాలికి, ఆమె ఆప్యాయతకు, స్నేహబంధానికి, సామాజిక అంతరాలు అడ్డురావని చెప్పే కథ.. 'సావాసం'. రచయిత్రి నెల్లుట్ల రుక్మిణి. మనుషులను, జీవితాలను, ప్రకృతిని పరిశీలించడం.. చిన్నప్పటినుంచే అలవాటు చేసుకున్నారు. 50 ఏళ్ల కింద.. ఇల్లెందు క్రాంతి స్కూలు ప్రిన్సిపాల్‌గా పని చేసినప్పుడు.. పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేసేవారు. ఆ పిల్లల తల్లిదండ్రులతో కలిగిన పరిచయం.. వీరిలో కథలు రాయాలనే తలంపునకు కారణమైంది. వారు చెప్పిన జీవిత వెతలనే, కథలుగా మలిచేందుకు ప్రయత్నించారు. వీరు రాసిన పలు కథలు.. కొత్తగూడెం రేడియో కేంద్రంలో మూడేళ్లపాటు ప్రసారమయ్యాయి. అనేక కథలు వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. 'వెన్నెల పూలు' బాలగేయ సంపుటి, 'బతుకు ఎతలు' కథల సంపుటిని ముద్రించారు. అనేక బహుమతులు, అవార్డులు, సన్మానాలు అందుకున్నారు. నిర్మాతగా.. శ్రీ


## ఈ ఐదు నగరాలు ప్రపంచంలోనే సంపన్నమైనవి.. అన్ని సౌకర్యాలకు నెలవు..











ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిధ్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా..

**న్యూయార్క్ నగరం,** యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.

**టోక్యో, జపాన్:** టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది.

**శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా,** సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది.

**లండన్,** లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు.

**సింగపూర్:** సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు.

## మజ్జిగలో చిటికెడు ఇంగువ కలిపి తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?










మజ్జిగతో కలిగే లాభాలేంటో దాదాపు ప్రతి ఒక్కరికీ తెలిసిందే, అయితే, మజ్జిగని నేరుగా తాగే బదులు ఓ పదార్థం కలిపి తాగితే బోలెడన్నీ లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువ శరీరంలో ఎసిడిటీని తగ్గిస్తుంది. ఇంగువ ఇమ్యూనిటీని బలపరుస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే ఇంగువ తాగితే చాలా మంచిది. ఇంగువలో రోగ నిరోధకత, యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఎక్కువ. ఇంగువతో బీపి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగ్గా మారుతుంది. రక్తం గడ్డకట్టడం లాంటి సమస్యలు ఉండవు. దీని వల్ల స్ట్రోక్, గుండె సమస్యలు, ప్రమాదకర సమస్యలు రావు. ఇంకా మరెన్నో లాభాలు ఉన్నాయని అవన్నీ తెలియాలంటే.. పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే...

మజ్జిగలో ఇంగువ కలుపుకుని తాగితే జీర్ణక్రియకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. మజ్జిగలో కొద్దిగా ఇంగువ కలుపుకుని తాగితే గ్యాస్, ఉబ్బరం, ఎసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పరగడుపున మజ్జిగ తాగితే చాలా మంచిది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇంగువ కలిపితే మరింత ఉపయోగం. ఇంగువ కలిపి తాగితే చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించే ఉపయోగపడుతుంది.



గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.



మజ్జిగలో జీర్ణవ్యవస్థ మెరుగుపర్చే ప్రో బయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇంగువ జీర్ణశక్తికి సంబంధించిన సమస్యలకు మందుగా పని చేస్తుంది. భోజనం చేసిన తరువాత చిటికెడు ఇంగువ, చిటికెడు ఉప్పును మజ్జిగలో కలిపి తీసుకుంటే పొట్టలో గ్యాస్ సమస్య గ్గుతుంది. దీనివల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది.

మజ్జిగలోని లాక్టోస్ కొంతమందికి అలర్జీలు, జీర్ణ సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల కొంతమందికి కడుపునొప్పి, విరోచనాలు, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. కడుపు నొప్పి, విరోచనాలను తగ్గించడానికి కొద్దిగా ఇంగువ కలిపి తీసుకుంటే మంచిది. మెరుగైన జీర్ణక్రియతో పాటు ఆరోగ్యం బాగుంటుంది.

మ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్కుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

ఇంగువ కలిపిన మజ్జిగ తీసుకోవటం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో అనారోగ్యకర ఆహారం ఎక్కువగా తినకుండా ఉంటారు. ఈ కారణంగానే బరువు తగ్గుతారు. ఈ రెండింటిని కలిపి తీసుకుంటే మహిళల్లో పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి, తిమ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్కుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

## మీ ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నాయా..? ఈ నాచురల్ టిప్స్‌ను పాటించండి చాలు..!



వర్షాకాలం వచ్చేసింది. సీజనల్ వ్యాధులు ఇప్పటికే చాలా మందికి వస్తున్నాయి. ఈ సీజన్ లో దోమలు కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి వాతావరణం ఉంటే దోమలు వృద్ధి చెందడం చాలా సులభతరం అవుతుంది. దీంతో దోమలు పుట్టలు పుట్టలుగా తయారై మన ఇండ్లలోకి వచ్చి మనపై దాడి చేస్తాయి. రాత్రి, పగలు తేడా లేకుండా మన రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుంటాయి. దీంతో మనకు అనేక విష జ్వరాలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. అయితే కొన్ని రకాల సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే దోమల బెడద ఉండదు. దోమలను తరిమి కొట్టవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. దోమలను తరమాలంటే ముందుగా దోమలు లేకుండా చూడాలి. ఇంటి చుట్టు పక్కల లేదా ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చేయాలి. దోమలకు ఇవే ఆవాసాలు కనుక నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చేయాలి.

### ఆయిల్స్..

చెత్తను కూడా శుభ్రం చేయాలి. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులకు చెత్తను అందించాలి. ఇక దోమలను తరిమేందుకు యూకలిప్టస్ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. ఒక స్ప్రే బాటిల్‌లో కొన్ని నీళ్లను తీసుకుని అందులో కొన్ని చుక్కల యూకలిప్టస్ ఆయిల్ వేయాలి. తరువాత బాగా కలపాలి. దీన్ని దోమలు ఉన్న చోట స్ప్రే చేయాలి. దీంతో దోమలు పారిపోతాయి. సిట్రొనెల్లా ఆయిల్ కూడా ఇలాగే అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని కూడా నీటిలో కలిపి ఉపయోగించాలి. దోమలను తరిమి కొట్టడంలో వేప నూనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ లభిస్తాయి. ఇవన్నీ కూడా దోమలను తరిమికొట్టగలవు. లావెండర్ ఆయిల్, పెప్పర్ మింట్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్, క్లోవ్ ఆయిల్, సినామన్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్.. ఇలా పలు రకాల ఆయిల్స్ లభిస్తాయి. వీటిలో ఏ ఆయిల్‌ను వాడినా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

### మొక్కలు..

దోమలను తరిమికొట్టాలంటే మీ ఇంట్లో కొన్ని రకాల ఇండోర్ మొక్కలను పెంచుకోవాలి. సిట్రొనెల్లా గ్రాస్ అని పిలవబడే ఓ రకమైన గడ్డిని ఇంట్లో పెంచాలి. ఇది మస్కిటో రీపెల్లెంట్ గుణాలను కలిగి ఉంటుంది. దీని వాసన దోమలకు నచ్చదు. దోమలను తరిమి కొడుతుంది. ఈ మొక్క నిమ్మ వాసన వస్తుంది. అందుకనే దోమలు పారిపోతాయి. లావెండర్ అనే మొక్కను ఇంట్లో పెంచుతున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మొక్క నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. దోమలు దూరంగా పారిపోతాయి. తులసి మొక్క ఉన్న ఇంట్లోకి దోమలు రావని చెబుతారు. కనుక తులసి మొక్కను కూడా పెంచుకోవాలి. బంతి పూల మొక్కలను ఇంట్లో లేదా ఇంటి ఆవరణలో పెంచితే దోమల బెడద నుంచి రక్షణ లభిస్తుంది. బంతిపూలు వెదజల్లే వాసన దోమలకు నచ్చదు. దోమలు దూరంగా పారిపోతాయి.

### ఈ చిట్కాలు కూడా..

పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పుదీనా ఆకుల నుంచి వచ్చే వాసన దోమలకు నచ్చదు. అవి దూరంగా పారిపోతాయి. లెమన్ బామ్ అనే మొక్కను పెంచుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. దీని నుంచి వచ్చే ఘాటైన నిమ్మ వాసన దోమలకు నచ్చదు. ఇది దోమలను పారిపోయేలా చేస్తుంది. అలాగే రోజ్‌మేరీ మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇవి కూడా దోమల నుంచి రక్షణను అందిస్తాయి. కాట్నిప్, యూకలిప్టస్, వెల్లుల్లి మొక్కలను పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవన్నీ దోమలు రాకుండా చేస్తాయి. అలాగే ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని కర్పూరం బిళ్లలను వేసి గదిలో పెట్టాలి. దాని నుంచి వచ్చే వాసనకు కూడా దోమలు పారిపోతాయి. అలాగే ఒక నిమ్మకాయను అడ్డంగా కోసి అందులో లవంగాలను గుచ్చి గదిలో కిటికీలు లేదా దోమలు ఉండే ప్రాంతంలో పెట్టాలి. ఈ వాసనకు కూడా దోమలు పారిపోతాయి. ఇలా దోమలను తరిమి కొట్టవచ్చు.

# ఒక్క నెలలోనే లక్షా 50 వేల లేఆఫ్‌లు
# ఈ ఏడాది అమెరికాలోని ఉద్యోగులకు గడ్డుకాలం!



అక్టోబరు నెలలో ఏకంగా లక్షా 50^వేల మంది ఉద్యోగులకు లేఆఫ్‌లు- గత 20 ఏళ్లలో ఒక నెలలో అత్యధిక లేఆఫ్‌లు- ఏఐ సాంకేతికత,నిర్వహణఖర్చులు తగ్గింపు ప్రధాన కారణంఅమెరికాలోని ప్రైవేట్ రంగంలోని ఉద్యోగులకు ఈ ఏడాది కూడా గడ్డుకాలమే నడుస్తోంది. యూఎస్ సంస్థలు వరుసగా లేఆఫ్‌లు ప్రకటించడం ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికాలో గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని విధంగా భారీగా ఉద్యోగాల్లో కోతలు పడ్డాయి. అక్టోబర్ నెలలో ఏకంగా లక్షా 53 వేల 74 మంది ఉద్యోగులకు అమెరికా సంస్థలు ఉద్వాసన పలికాయి. ఈ మేరకు ఛాలెంజర్ గ్రే అండ్ క్రిస్మస్ సంస్థ నివేదిక వెల్లడించింది. పేర్కొం ది.గత 20 ఏళ్లలో ఒక నెలలోఇంతభారీమొత్తం లోఉద్యోగుల ను తొల గించడం ఇదే తొలిసారిని తెలిపింది. ప్రైవేట్‌రంగంలోనిటెక్ రంగ సంస్థలు తొలుత లేఆఫ్‌లు ప్రకటించగావాటినిఅనుసరి స్తూరిటైల్ ,సర్వీసెస్ రంగా ల్లోనికంపెనీలు ఉద్యోగాల తొలగింపు ప్రక్రియను చేపట్టినట్లు వివరించింది. నిర్వహణ ఖర్చుల తగ్గింపు ఇందుకు ప్రధాన కారణమని ఛాలెంజర్ గ్రే అండ్ క్రిస్మస్ సంస్థ పేర్కొంది.తర్వాత సాంకేతికతో పాటు %ఞూ+జు% ప్రభావం కూడా మరో కారణంగా విశ్లేషించింది. గతేడాది అక్టోబరుతో పోలిస్తే ఈ ఏడాది అదే నెలలో తొలగింపులు 175 శాతం పెరిగినట్లు పేర్కొంది. అమెరికాలో ఈ ఏడాది ప్రారంభం నుంచి అక్టోబర్ వరకు మొత్తం 10 లక్షల 99 వేల 500 మంది ఉద్యోగాలు కోల్పోయారు. గతేడాది ఇదే కాలానికి 6 లక్షల 64 వేల 839 మందిని తొలగించినట్లు తెలిపింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది లేఆఫ్‌లు 65 శాతం పెరిగినట్లు వివరించింది.2020 నుంచి ఈ ఏడాది అక్టోబరు వరకు ఉద్యోగాల కోతలు అత్యధిక స్థాయిలో ఉన్నట్లు ఛాలెంజర్ గ్రే అండ్ క్రిస్మస్ సంస్థ నివేదిక పేర్కొంది. ఈ సమయంలో 23 లక్షల 4 వేల755 మందికి ఉద్వాసన పలికినట్లు వెల్లడించింది. కొవిడ్ మహమ్మారి సమయంలో పెద్దసంఖ్యలో జరిగిన నియమకాలను తగ్గించుకునే పనిలో కొన్ని సంస్థలు నిమగ్నమయ్యాయని పేర్కొంది.సాంకేతికత స్వీకరణ, పెరుగుతున్న ఖర్చులు వంటివి నియామకాలను స్తంభింపజేశాయని వెల్లడించింది. ఉద్యోగాల తొలగింపు ప్రక్రియను చేపట్టిన సంస్థల సంఖ్య కూడా పెరిగిందని వివరించింది. సెప్టెంబరులో ఆ సంఖ్య 400గా ఉంటే అక్టోబరులో అది 450కి చేరినట్లు వెల్లడించింది.మెజాన్‌లోనూ ఇదే పరిస్థితి!అంతకముందు ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ కూడా పెద్దఎత్తున ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. 14 వేల కార్పొరేట్ ఉద్యోగాలను తొలగించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెజెన్స్‌పై పెద్దఎత్తున ఖర్చు చేస్తున్న నేపథ్యంలో ఉద్యోగాల తొలగింపును ప్రకటించింది. అంతకుముందు అమెజాన్‌లో దాదాపు 30 వేల ఉద్యోగాల తొలగింపు ఉంటుందని ప్రచారం వేళ ఆ సంస్థ నుంచి అధికారికంగా ఈ ప్రకటించింది. కస్టమర్ల ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త పంథాలో ముందుకెళుతున్నామని అమెజాన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బెతత్ గలెట్టి ఉద్యోగులకు రాసిన సందేశంలో పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బ్యూరోక్రసీని తగ్గించి, అనవసర లేయర్లను తొలగిస్తున్నామని, వనరులను సంపూర్ణంగా వినియోగించుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గతేడాది అమెజాన్ సీఈఓ యాండీ జెస్సీ ఉద్యోగులకు రాసిన లేఖను కూడా మెమోకు జత చేశారు. లేఆఫ్‌ల కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన వ్యక్తులు, టీమ్స్‌ను త్వరలో నోటిఫై చేయనున్నారు.

# సిబిల్' స్కోర్ తక్కువ ఉంటే ఉద్యోగం
# ఇవ్వరట- క్లారిటీ ఇచ్చిన కేంద్రం




ఉద్యోగాల భర్తీలో షాకింగ్ నిబంధన- 650 కంటే తక్కువ సిబిల్ స్కోర్ ఉంటే నో జాబ్- క్లారిటీ ఇచ్చిన ప్రభుత్వంజారీ అయ్యే క్రెడిట్ స్కోరు తక్కువగా ఉన్నవాళ్లకు ఉద్యోగాలు వచ్చే అవకాశాలు తగ్గిపోతాయి. ఏయే రంగాల్లో ఉద్యోగాల భర్తీకి 'సిబిల్ స్కోర్' నిబంధన వర్తిస్తుంది? ఉద్యోగం రావాలంటే కనీసం ఎంత సిబిల్ స్కోర్ ఉండాలి? ఒకవేళ సిబిల్ రికార్డు అప్‌డేటెడ్‌గా లేకుంటే అభ్యర్థులు ఏం చేయాలి ఇంతకీ ఈ నిబంధన ఎందుకు? తెలుసుకుందాం.'క్రెడిట్ స్కోర్', 'సిబిల్ స్కోర్' ఏమిటివి?మన ఆర్థిక క్రమశిక్షణకు ఒక శాస్త్రీయ కొలమానమే 'క్రెడిట్ స్కోర్'. మనం ఎన్ని అప్పులు చేస్తున్నాం? అప్పులను సరిగ్గా, సకాలంలో తీరుస్తున్నామా లేదా? క్రెడిట్ కార్డులను ఎలా వినియోగిస్తున్నాం? అనే అంశాల ఆధారంగా మన క్రెడిట్ హిస్టరీ రూపొందుతుంది. ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రెడిట్ బ్యూరోలు నమోదు చేస్తుంటాయి. మన దేశంలోని ప్రఖ్యాత క్రెడిట్ బ్యూరోలు 'ట్రాన్స్ యూనియన్ సిబిల్ ' ఎక్స్‌పీరియన్ ఈక్విఫ్యాక్స్, క్రిఫ్ హై మార్క్ వీటిలో 'సిబిల్' చాలా ఫేమస్. రుణాలు, క్రెడిట్ కార్డుల మంజూరుకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సిబిల్ స్కోరునే ఎక్కువగా పరిగణనలోకి తీసుకుంటాయి. అందుకే ఇటీవలే పార్లమెంటు ప్రశ్నోత్తరాల్లోనూ 'క్రెడిట్ స్కోర్' అని కాకుండా 'సిబిల్ స్కోర్' అని ప్రస్తావించారు. క్రెడిట్ స్కోరు అనేది 300 నుంచి 900 వరకు ఉండే 3 అంకెల సంఖ్య. మన క్రెడిట్ హిస్టరీ బాగుంటే ఎక్కువ క్రెడిట్ స్కోరు వస్తుంది. ఒకవేళ బాగా లేకుంటే తక్కువ క్రెడిట్ స్కోరు వస్తుంది. కాగా, సిబిల్, ఈక్విఫ్యాక్స్ అనేవి అమెరికా కంపెనీలు. ఎక్స్‌పీరియన్ అనేది ఐర్లాండ్ కంపెనీ. క్రిఫ్ హై మార్క్ కంపెనీ భారత్‌లోనే స్థాపితం కాగా, దానిలోని మెజారిటీ వాటాను ఇటలీ కంపెనీ క్రిఫ్ కొనుగోలు చేసింది.కనీసం 650 సిబిల్ స్కోర్ ఉంటేనే బ్యాంకు ఉద్యోగమాతాజాగా పార్లమెంటు సమావేశాలు వేదికగా సీపీఎం రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిటాస్ కేంద్ర ఆర్థిక శాఖను కీలకమైన ప్రశ్నను అడిగారు. "బ్యాంకు ఉద్యోగాలకు అప్లై చేసే అభ్యర్థులకు 650 లేదా అంతకంటే ఎక్కువ సిబిల్ స్కోరును తప్పనిసరి చేశారా" అని ఆయన ప్రశ్నించారు. "సిబిల్ స్కోరు తక్కువగా ఉన్న పేద, మధ్యతరగతి అభ్యర్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుంటుందా? విద్యా రుణాలను తిరిగి చెల్లించేందుకు అవస్థలు పడుతున్న విద్యార్థుల ఆవేదనను పరిగణనలోకి తీసుకుంటారా" అని ఎంపీ జాన్ బ్రిటాస్ అడిగారు.అప్లై చేసే టైంలో 'సిబిల్' అక్కర్లేదు : కేంద్రంఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) 2023-2024కు సంబంధించిన జాతీయ బ్యాంకుల ఉద్యోగ నియామక ప్రక్రియలో అభ్యర్థులకు కనీసం 650 సిబిల్ స్కోర్ ఉండాలనే రూల్‌ను పెట్టిందని కేంద్రం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభకు చెప్పారు. అయితే, ఈ నిబంధనను 2024-25కు సంబంధించిన జాతీయ బ్యాంకుల ఉద్యోగ నియామక ప్రక్రియ నుంచి తొలగించామని ఆయన వెల్లడించారు. ఇప్పుడు బ్యాంకు ఉద్యోగాలకు అప్లై చేసే సమయంలో అభ్యర్థులు సిబిల్ స్కోరును పొందుపర్చాల్సిన అవసరం లేదని పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. కానీ వారు బ్యాంకులో ఉద్యోగంలో చేరే సమయంలో క్రెడిట్ స్కోరును చూపించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థికి చెందిన సిబిల్ రికార్డు అప్‌డేటెడ్‌గా లేకుంటే, అతడు బ్యాంకు/ఆర్థిక సంస్థ నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ)ను పొందాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

# పాస్‌బుక్ లైట్ వచ్చేసింది
# ఇకపై ఒక్క క్లిక్‌తోనేట్రాన్స్‌ఫర్, సెటిల్‌మెంట్ !




ఈపీఎఫ్ఓ 3.0 సంస్కరణలు- ఉద్యోగుల కోసం 'పాస్‌బుల్ లైట్' లాంచ్- ఇది ఎలా పనిచేస్తుందంటే ఉద్యోగులకు గుడ్ న్యూస్?. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ తన ఈపీఎఫ్ఓ 3.0 సంస్కరణల్లో భాగంగా పాస్‌బుక్ లైట్‌ను లాంచ్ చేసింది. దీని ద్వారా అనేక కొత్త సేవలను ప్రారంభించింది. ఇది ఉద్యోగుల సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, ఈపీఎఫ్ఓ లావాదేవీల పారదర్శకతను పెంచుతుంది.కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ 'ఈపీఎఫ్ఓ పాస్‌బుక్ లైట్'ను తాజాగా లాంచ్ చేశారు. దీని ద్వారా ఈపీఎఫ్ఓ సేవలన్నింటినీ ఇకపై ఒకే లాగిన్ ఐడీ ద్వారా పొందవచ్చు. ఇప్పటిదాకా వేర్వేరుగా ఉన్న లాగిన్‌లను ఒకే గొడుగు కిందకు తెస్తున్నట్లు కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. దీనివల్ల దాదాపు 7 కోట్ల మంది చందాదారులకు ప్రయోజనం కలగనుందని ఆయన వెల్లడించారు. ఈ పాస్‌బుక్ లైట్ ద్వారా పీఎఫ్ ఖాతాదారులు తమ అకౌంట్ వివరాలను, పీఎఫ్ హిస్టరీని, తమ కంట్రిబ్యూషన్?, విత్‌డ్రా, బ్యాలెన్స్ వివరాలను సులువుగా చూసుకోవడానికి వీలు ఏర్పడుతుందని పేర్కొన్నారు.గతంలో ఇలా చేయాలంటే ఈపీఎఫ్ఓ పాస్‌బుక్ పోర్టల్‌లోకి ప్రత్యేకంగా లాగిన్ కావాల్సి ఉండేది. అంటే డ్యూయెల్ లాగిన్?, పాస్‌వర్డ్?లను ఎంటర్ చేయాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ఆ సమస్య తొలగిపోయింది. కనుక ఇకపై పీఎఫ్ ఖాతాదారులు అత్యంత సులభంగా, వేగంగా తమ అకౌంట్ వివరాలను చూసుకోవచ్చు. అయితే పూర్తి వివరాలు చూడాలంటే మాత్రం పాత పోర్టల్‌ను కచ్చితంగా ఉపయోగించాల్సిందే.పీఎఫ్ బదిలీ ఇప్పుడు మరింత సులభం!ఇప్పటి వరకు ఉద్యోగులు ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ ప్రక్రియ చాలా క్లిష్టంగా ఉంటూ వచ్చింది. అందుకే ఈ ప్రక్రియను తాజాగా సరళీకృతం చేశారు. గతంలో పీఎఫ్ బదిలీకోసం ఫారమ్?-13 కచ్చితంగా అవసరం ఉండేది. బదిలీ ధ్రువీకరణ పత్రం(ఎనెగ్జర్?-కె)పీఎఫ్ కార్యాల యాల మధ్యే జరిగేది. కానీ ఇప్పుడు పీఎఫ్‌ఖాతాదారులే నేరుగా ఎనెగ్జర్?-కె పీడీఎఫ్ ఫైల్‌ను ఈపీఎఫ్ఓ పోర్టల్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.అంతేకాదు పీఎఫ్ బదిలీ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లోనే ట్రాక్ చేసుకోవచ్చు.పాదర్శకత పెంచడానికి, ఉద్యోగులకుమరింతసౌలభ్యం కలిగించడమే లక్ష్యంగా ఈ నూతన మార్పుచేశారు.ఏపీఐఇంటిగ్రేష న్ఈపీఎ ఫ్ఓ 3.0 సంస్కరణల్లో భాగంగా ఇప్పటికే ఉన్న ఏపీఐలను అనుసంధానం చేశారు. దీని వల్ల పాస్‌బుక్ పోర్టల్‌పై భారం తగ్గుతుంది. కార్యాచరణ సామర్థ్యం పెరుగుతుంది అని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. దీని వల్ల లక్షలాది ఉద్యోగులకు నేరుగా ప్రయోజనం చేకూరుతుందని అని ఆయన అన్నారు. ఇకపై పీఎఫ్ లావాదేవీలు, బదిలీలు సులభతరం అవుతాయని చెప్పారు.సెటిల్‌మెంట్ పరిస్థితి ఏమిటిఈపీఎఫ్ఓ 3.0 సంస్కరణల వల్ల పీఎఫ్ సెటిల్‌మెంట్?, ముందస్తు ఆమోదం ప్రక్రియ సరళీకృతం అవుతుంది. ఎలా అంటే చాలా సందర్భాల్లో పీఎఫ్ సెటిల్‌మెంట్ ముందస్తు ఆమోదం బాధ్యతను ఉన్నత అధికారుల నుంచి అసిస్టెంట్ కమిషనర్లు, దిగువ స్థాయి అధికారులకు బదిలీ చేశారు. దీని వల్ల పీఎఫ్ బదిలీలు, సెటిల్‌మెంట్లు,అడ్వాన్సులు,రీఫండ్?లు,చెక్కు/ఈసీఎస్?/ఎన్ ఈఎఫ్?టీరిటర్నులు, వడ్డీ సర్దుబాట్లు ప్రాసెసింగ్ మరింత వేగవంతం అవుతుంది.అంతేకాదు, ఈపీఎఫ్ఓ ఖాత్దాదారులు భవిష్యత్ అవసరాల కోసం శాశ్వత డిజిటల్ రికార్డును నిర్వహించుకోవడానికి వీలవుతుంది. ఇది ప్రధానంగా ఈపీఎస్ (ఉద్యోగుల పెన్షన్ పథకం) ఖాతాదారులకు ఎంతో ఉపయోగపడుతుంది

# హెచ్‌డీఎఫ్‌సీ రుణాలు చౌక ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది.

HDFC BANK

మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్‌ఆర్)ని పది బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. ఎంపిక చేసిన రుణాలకు మాత్రమే ఈ తగ్గింపు వర్తించనున్నదని పేర్కొంది. ఎంసీఎల్‌ఆర్‌ని 10 బేసిస్ పాయింట్లు తగ్గించిన బ్యాంక్న్యూఢిల్లీ, నవంబర్ 7: ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్‌ఆర్)ని పది బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. ఎంపిక చేసిన రుణాలకు మాత్రమే ఈ తగ్గింపు వర్తించనున్నదని పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఎంసీఎల్‌ఆర్ 8.35 శాతం నుంచి 8.60 శాతం మధ్యలోకి దిగొచ్చాయి. దీంతో ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్‌ఆర్‌ని 10 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో వడ్డీరేటు 8.45 శాతం నుంచి 8.35 శాతానికి దిగిరాగా, నెల రుణాలపై వడ్డీ కూడా 8.40 శాతం నుంచి 8.35 శాతానికి దించింది బ్యాంక్.అలాగే మూడు నెలల కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటును 5 బేసిస్ పాయింట్లు కోత విధించడంతో వడ్డీరేటు 8.45 శాతం నుంచి 8.40 శాతానికి దిగిరాగా, ఆరు నెలల రుణ రేటు 8.55 శాతం నుంచి 8.45 శాతానికి దించిన బ్యాంక్..ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటును 8.55 శాతం నుంచి 8.50 శాతానికి తగ్గించింది. రెండేండ్ల కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటును 8.60 శాతం నుంచి 8.55 శాతానికి, మూడేండ్ల రుణాలపై వడ్డీరేటును 8.65 శాతం నుంచి 8.60 శాతానికి తగ్గించినట్టు బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది.డిపాజిట్లపై వడ్డీరేటు..డిపాజిట్లను ఆకట్టుకోవడానికి బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సాధారణ ప్రజలకు 2.75 శాతం మొదలుకొని గరిష్ఠంగా 6.60 శాతం వరకు వడ్డీని ఆఫర్ చేస్తున్నది. అలాగే సీనియర్ సిటిజన్లకు 3.25 శాతం నుంచి 7.10 శాతం వరకు వడ్డీని చెల్లిస్తున్నది. ఈ వడ్డీరేటు రూ.3 కోట్ల లోపు డిపాజిట్లకు మాత్రమే వర్తించనున్నదని పేర్కొంది.

# ఇకపై ఆధార్ సెంటర్లకు వెళ్లక్కర్లేదు!
# మొబైల్‌లోనే పేరు, అడ్రస్, నంబర్ మార్పులు చేర్పులు!!




ఏఐ, ఫేస్ ఐడీ ఫీచర్లతో కొత్త ఈ-ఆధార్ యాప్?- ఇకపై ఆధార్ సెంటర్లకు వెళ్లాల్సిన పనే లేదు!ఆధార్ కార్డ్ యూజర్లు అందరికీ గుడ్ న్యూస్. త్వరలోనే ఏఐ, ఫేస్ ఐడీ ఫీచర్లతో కొత్త 'ఈ-ఆధార్ యాప్'ను లాంఛ్ చేసేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) సిద్ధమవుతోంది. ఇది కనుక అందుబాటులోకి వస్తే మీ మొబైల్‌లోనే మీరు పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోన్ నంబర్ అప్డేట్ చేసుకోవడానికి వీలవుతుంది.పస్తుతం ఎవరైనా తమ నమోదు కేంద్రాలకు 0వ్యక్తిగతంగా వెళ్లాల్సి వస్తోంది. దీని వల్ల చాలా సమయం, డబ్బు వృథా అవుతోంది. చిన్నఅప్డేట్‌చేయాలన్నా ఆధార్ సెంటర్ల వద్దక్యూలోనిలబడాల్సివస్తోంది. ఉద్యోగులు అయితే ఒక రోజు సెలవు పెట్టాల్సివస్తోంది.మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో, ఇంటర్నెట్ అందుబాటులో లేనిప్రాంతాల్లోనిప్రజలైతేచాలా ఇబ్బం దులుపడుతున్నారు.అందుకేఈ సమస్య లకుచెక్‌పెట్టేందుకుయూఐడీఏఐ సిద్ధమ వుతోంది సరికొత్త ఈ-ఆధార్ మొబైల్ యాప్‌నుఅభివృద్ధిచేస్తోంది .బయో మెట్రిక్ డేటా మార్చుకోవచ్చాకొత్త యాప్‌అందుబాటులోకి వచ్చినప్పటికీ, వేలిముద్రలు, ఐరిస్ స్కాన్ లాంటి బయోమెట్రిక్ డేటాలో మార్పులు చేయాలంటే, కచ్చితంగా వ్యక్తిగతంగా ఆధార్ సెంటర్లకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూఐడీఏఐ 'బయోమెట్రిక్ అప్డేట్' గడువును 2025 నవంబర్ వరకు పొడిగించింది.ఇంతకీ ఇది సురక్షితమేనా?ఏఐ, ఫేస్ ఐడీ ఫీచర్లతో కొత్త 'ఈ-ఆధార్ యాప్'ను తీసుకువస్తున్నారు. కనుక ఆధార్ వివరాల అప్డేట్ ప్రక్రియ చాలా వేగవంతం అవుతుంది. పైగా ఇది సురక్షితంగా ఉంటుంది. ప్రస్తుతం ఆధార్ వివరాలు అప్డేట్ చేయాలంటే పాస్‌వర్డులు, ఓటీపీలు ఎంటర్ చేయాల్సి వస్తోంది. కానీ కొత్త యాప్ అందుబాటులోకి వస్తే ఫేస్ ఐడీతో నేరుగా లాగిన్ అవ్వవచ్చు. వివరాలు అప్డేట్ చేయవచ్చు. కనుక యూజర్ల వ్యక్తిగత వివరాల చోరీకి, మోసాలకు అవకాశం తగ్గుతుంది.ఆటోమేటిక్ వెరిఫికేషన్‌కొత్త యాప్ వచ్చిన తరువాత ఆటోమేటిక్?గా వెరిఫికేషన్ పూర్తి అయిపోతుంది. ఎలా అంటే యూజర్ తన ఆధార్ చిరునామా వివరాలు సమర్పిస్తే, ఆ వివరాలు సరైనవో, కావో క్రాస్?-వెరిఫికేషన్ చేస్తుంది. ఇందుకోసం ప్రభుత్వ డేటా బేస్‌ను ఉపయోగిస్తుంది. అంటే మీ పాన్ డేటాబేస్?, పాస్‌పోర్ట్ ఆఫీస్??, డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రీ సహా ఇతర వివరాలను ఆటోమేటిక్?గా వెరిఫై చేస్తుంది. దీనితో పాటు మీ చిరునామా నిర్ధరణ చేయడానికి, మీ విద్యుత్ బిల్లులు వంటి వాటిని కూడా తనిఖీ చేస్తుంది.ఈ కొత్త యాప్ అవసరమాభారతదేశంలో 130 కోట్లకు పైగా ఆధార్ కార్డు హోల్డర్లు ఉన్నారు. వీరిలో చాలా మంది మారుమూల ప్రాంతాల్లో, ఇంటర్నెట్ అందుబాటులో లేని స్థితిలో ఉన్నారు. చాలా మందికి డిజిటల్ అక్షరాస్యత, ప్రయాణ సౌకర్యాల లేమి లాంటి సమస్యలు ఉన్నాయి. ఉద్యోగులకు సరైన సమయానికి సెలవులు దొరకని పరిస్థితి- ఇలాంటి చాలా సమస్యలు ఉన్నాయి. అందువల్ల కొత్త ఈ-ఆధార్ యాప్ తీసుకువస్తే, వీళ్లతోపాటు అందరికీ కచ్చితంగా చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ఆధార్‌ను చాలా సులువుగా అప్డేట్ చేసుకోవడానికి వీలవుతుంది. అందుకే ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ, యూఐడీఏఐ కొత్త ఈ-ఆధార్ మొబైల్ యాప్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాయి.

# దివీస్ లాభం 689 కోట్లు

Divis

రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజాల్లో ఒకటైన దివీస్ ల్యాబ్ ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను కంపెనీ రూ.689 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది.రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజాల్లో ఒకటైన దివీస్ ల్యాబ్ ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను కంపెనీ రూ.689 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది.క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.510 కోట్ల లాభంతో పోలిస్తే 35 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో ఆదాయం రూ.2,338 కోట్ల నుంచి రూ.2,715 కోట్లకు పెరిగినట్టు వెల్లడించింది. నిజానికి నిర్వహణ ఖర్చులు రూ.1,722 కోట్ల నుంచి రూ.1,948 కోట్లకు పెరిగినా భారీ లాభాలే వచ్చాయి.

# మూడోరోజూ అదే తీరు.. నష్టపోయిన దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను ఉపసంహరించుకుపోవడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు సూచీలను నష్టాలవైపు నడిపించాయి. వారాంతం ట్రేడింగ్ ముగిసేసరికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ కొనసాగుతున్నది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను ఉపసంహరించుకుపోవడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు సూచీలను నష్టాలవైపు నడిపించాయి. వారాంతం ట్రేడింగ్ ముగిసేసరికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 94.73 పాయింట్లు కోల్పోయి 83,216.28 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 640 పాయింట్లకు పైగా నష్టపోయిన సూచీకి చివర్లో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన వార్తలు నష్టాలను నియంత్రించగలిగాయి. మరో సూచీ నిఫ్టీ 25,500 పాయింట్ల దిగువకు పడిపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 17.40 పాయింట్లు కోల్పోయి 25,492.30 వద్ద నిలిచింది. దేశీయ టెలికాం దిగ్గజాల్లో ఒకటైన భారతీ ఎయిర్‌టెల్ షేరు 4.46 శాతం మొగ్గుచూపారు.దీంతోపాటు టెక్ మహీంద్రా, ట్రెంట్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి. కానీ, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ప్రారంభంలో భారీగా నష్టపోయిన సూచీలకు గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు నష్టాలను తగ్గించుకోగలిగాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. రంగాలవారీగా టెక్నాలజీ రంగ సూచీ అత్యధికంగా 1.46 శాతం నష్టపోగా..టెలికాం 1.19 శాతం, పవర్, ఐటీ, సర్వీసెస్ రంగ సూచీలు నష్టపోయాయి. కానీ, మెటల్, ఫైనాన్షియల్ సర్వీసెస్, కమోడిటీస్, ఆటో, బ్యాంకింగ్ రంగ సూచీలు లాభపడ్డాయి. మొత్తంమీద ఈ వారంలో సెన్సెక్స్ 722.43 పాయింట్లు, నిఫ్టీ 229.8 పాయింట్లు నష్టపోయాయి.



# ప్రేమ అంటే సంకెళ్లు కావు.. గాయమైన మనసును..


ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నటనకు రష్మిక మందన్నాకు జాతీయ అవార్డు రావాల్సిందే! నిన్నటివరకు ఇది అల్లు అరవింద్ మాట.. కానీ, ఈ సినిమా చూశాక చాలామందిదీ ఇదే మాట! రష్మికకు అవార్డు ఇచ్చి తీరాల్సిందే.. అంత అద్భుతంగా నటించింది అని కొనియాడుతున్నారు. రష్మిక మందన్నా, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రలో నటించిన మూవీ ది గర్ల్‌ఫ్రెండ్. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు (నవంబర్ 7న) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా రష్మిక సోషల్ మీడియా వేదికగా ఓ లవ్ లెటర్ రాసింది. అమ్మాయిలందరికీ దాన్ని అంకితమిచ్చింది. అందులో ఏముందంటే.. స్త్రీగా ఎదుగుతున్న అమ్మాయిలందరికీ నా ప్రేమలేఖ.. 'నీకేం తెలుసు?' అన్న ప్రశ్న ఎదుర్కొనే ప్రతి అమ్మాయి 'తనకేం కావాలో బాగా తెలుసు' అనే స్థాయికి చేరుకుంటుంది. ఈ జర్నీ చిన్నదేమీ కాదు.

ప్రేమ అంటే బంధీ అవడం కాదు

నువ్వు ఎంతోదూరం వచ్చావ్.. ఇప్పటికైనా నిన్ను నువ్వు ప్రేమించు, నిన్ను చూసి నువ్వు గర్వపడు. ఇలాంటి అమ్మాయిలకు అండగా నిలబడిన అబ్బాయిలు.. మీ ప్రేమ వల్లే తాను ఇంత ధైర్యంగా నిలబడగలిగింది. ప్రేమలో ఎవరూ మాట్లాడని విషయాల గురించి ఈ సినిమా చర్చిస్తుంది. ప్రేమ అంటే హద్దులు గీసుకుని బంధీ అవడం కాదు, స్వేచ్ఛగా జీవించడం.. ఎన్ని గాయాలైనా సరే.. మనసును తేలిక చేసుకుని ధైర్యంగా ముందుకు సాగడం.

మిమ్మల్ని మీరు ప్రేమించండి

నా ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాను. ఈ సినిమా మీ మనసును తాకుతుందని, మీ బలాన్ని మీకు గుర్తు చేస్తుందని ఆశిస్తున్నాను. మిమ్మల్ని మీరు ప్రేమిస్తారని అనుకుంటున్నాను. అదే గనక నిజమైతే నా ఆశయం నెరవేరినట్లే! నిశ్శబ్దాన్ని చీల్చుకుని ధృడసంకల్పంతో ముందడుగు వేసేవారికి.. వారిని వెన్ను తట్టి ప్రోత్సహించే వారికోసమే నా ఈ ప్రేమలేఖ అని ట్వీట్ చేసింది. ఈ లవ్ లెటర్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.




# మలయాళంలో ఎంట్రీ ఇస్తున్న అనుష్క

## 'కథనార్' నుంచి ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ భామ అనుష్క శెట్టి మలయాళం ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సంగతి తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కథనార్ ఈ సినిమాకు రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత గోకులం గోపాలన్ నిర్మిస్తున్నాడు. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం రాబోతుండగా.. ఈ చిత్రంలో జయసూర్య, ప్రభుదేవ, ప్రేమదేశం వినీత్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే నేడు అనుష్క శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం అనుష్క ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ చిత్రంలో అనుష్కా నీలా అనే పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది.




# 'ది ఫ్యామిలీ మ్యాన్-3' యాక్షన్ ట్రైలర్ విడుదల

'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్‌కు చాలామంది అభిమానులు ఉన్నారు. తొలి సిరీస్ 2019లో విడుదల కాగా.. రెండో సీజన్ 2021లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, మూడో సీజన్ నవంబర్ 21న విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్-3 ట్రైలర్ విడుదల చేశారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్‌లో మనోజ్ బాజ్‌పాయ్ కీలక పాత్ర పోషించారు. ఆయనకు జోడీగా ప్రియమణి నటించారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగులో కూడా విడుదల కానుంది.

# 'ఓజీ' దర్శకుడితో సచిన్ టెండూల్కర్



పవన్ కళ్యాణ్‌తో ఓజీ తెరకెక్కించి బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు దర్శకుడు సుజిత్. ప్రస్తుతం ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. అయితే సుజిత్ మాజీ క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో కలిసి దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీరిద్దరూ కలిసి ఒక యాడ్ కోసం పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ యాడ్‌లో సచిన్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. సుజిత్ దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. సుజిత్ ప్రస్తుతం నానితో ఒక సినిమాను తెరకెక్కించే పనిలో ఉన్నాడు. ఈ చిత్రం బ్లడీ రోమియో అనే టైటిల్‌తో రాబోతున్నట్లు సమాచారం. నాని సరసన పూజా హెగ్డే నటించనున్నట్లు తెలుస్తోంది.



# అన్నా.. హీరోయిన్ సైజ్ తెలీదు, కానీ మాకైతే రౌడీ షర్ట్స్ రెడీగా పెట్టుకో..

చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎన్నో సినిమాలు, సీరియల్స్ చేసిన రోహన్ ౘ90'%ం% వెబ్ సిరీస్‌తో ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చాడు. తన టాలెంట్‌కు ఫిదా అయిన దర్శకనిర్మాతలు రోహన్ కోసం మంచి పాత్రలు ఆఫర్ చేస్తున్నారు. అలా వెబ్ సిరీస్‌లు, సినిమాలతో ఫుల్ బిజీ అయ్యాడు రోహన్ రాయ్. అతడు కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం ద గ్రేట్ ప్రీవెడ్డింగ్ షో. తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన ఈ మూవీ నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కథపై నమ్మకంతో ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్ వేశారు. సినిమా చూసినవాళ్లంతా కూడా బాగుందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు. దీంతో మూవీ హిట్టు కొట్టేసినట్లేనని చిత్రయూనిట్ ఫిక్సయిపోయింది. ఈ క్రమంలో నటుడు రోహన్ కల్ట్ బొమ్మ ఇచ్చామని తొడ కొట్టి మరీ చెప్పాడు. విజయ్ దేవరకొండ అన్నా.. నా సైజ్ ఎస్.. హీరోయిన్ సైజ్ తెలీదు. మా మొత్తం టీమ్‌కు రౌడీ షర్ట్స్ రెడీగా పెట్టుకో.. మేమందరం నీ దగ్గరికి వస్తున్నాం అని స్పీచ్ ఇచ్చాడు.

నీ అభిమానిని: విజయ్ దేవరకొండ

ఇది హీరో విజయ్ దేవరకొండ కంటపడింది. రోహన్.. నీకేది కావాలంటే అది తీసుకో.. ౘ90'%ం%: ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ చూసినప్పటి నుంచి నీకు అభిమానిగా మారిపోయాను. త్వరలోనే కలుద్దాం. ప్రీవెడ్డింగ్ షో మూవీ సక్సెస్ అయినందుకు టీమ్ మొత్తాన్ని అభినందిస్తున్నా అంటూ ట్వీట్ చేశాడు. ఇటీవల తెలుగు యూట్యూబర్ మౌళి హీరోగా నటించిన లిటిల్ హార్ట్స్ కూడా ఘన విజయం సాధించింది. ఆ సమయంలో హీరో విజయ్.. వారిని అభినందిస్తూ రౌడీ షర్ట్స్ బహుమతిగా ఇచ్చాడు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332